aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610
VINTAARA INSTITUTE OF TECHNOLOGY
Build Your Dream Career
ADMISSION OPEN
HYDERABAD & VIJAYAWADA & VISAKHAPATNAM & GUNTUR

నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
శనివారం
22-08-2026 సంపుటి : 01 సంచిక : 151 పేజీలు : 08 వెల : ₹ 5/-
తెలుగు దినపత్రిక

BESQATI
www.besqati.com
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com



## సరిహద్దుల భద్రతే దేశ భద్రత

- కంచెకు గత సీఎం మమత అడ్డుపడ్డారు
- భూమి ఇవ్వడానికి నిరాకరించారు
- సుబేందు బెంగాల్ సీఎం అయ్యాక కంచెకు మార్గం
- సిలిగురిలో హోం మంత్రి అమిత్ షా వెల్లడి

**కోల్‌కతా**

పశ్చిమ బెంగాల్ సరిహద్దులు సురక్షితం కాకుండా భారతదేశం సురక్షితం కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. శుక్రవారం సిలిగురిలో శాస్త్ర సీమా బల్ సరిహద్దు ప్రధాన కార్యాలయంలో వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రసంగిస్తూ పశ్చిమ బెంగాల్ కానీ భారతదేశం కానీ సరిహద్దులు సురక్షితం కాకుండా సురక్షితంగా ఉండవని

-మిగతా 3 లో



03

## ఇమ్రాన్ ఖాన్ జైలులో ఉండటమే సురక్షితం..!

- నిర్ధారించిన వైద్యులు, హాస్పిటల్ నుంచి జైలుకు తరలింపు
- కట్టుదిట్టమైన భద్రత మధ్య జైలుకు పయనం
- సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రత్యేక వైద్య సేవలు
- 2023 ఆగస్టు నుంచి జైలు జీవితం
- తనపై కేసులు రాజకీయ ప్రేరేపితమన్న ఇమ్రాన్ ఖాన్
- ఆరోపణలను ఖండించిన పాకిస్థాన్ ప్రభుత్వం



## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

- బంగాళాఖాతంలో ఏర్పడిన మరో అల్పపీడనం
- తెలంగాణలో 28 వరకు వానలు!
- తెలంగాణలోని 16 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- ఏపీలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు
- కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వానలు

**హైదరాబాద్, ఆగస్టు 21 (మహాప్రభ)**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావం కారణంగా తెలంగాణలో నేటి (ఆగస్టు 21) నుంచి ఈ నెల 28వ తేదీ వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రధానంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

-మిగతా 3 లో

## సీఎం అమెరికా పర్యటనకు
# కేంద్రం నో

### అనుమతి నిరాకరించిన విదేశాంగ శాఖ


- ముఖ్యమంత్రి హోదాకు పర్యటన ఉద్దేశానికి పొంతన లేదని వివరణ
- సీఎం రేవంత్‌రెడ్డి విస్మయం
- రాజకీయ కారణాలతోనే అనుమతి నిరాకరించారు
- అయినా.. కేంద్రం ఆదేశాలను గౌరవిస్తా
- తెలంగాణ అభివృద్ధి, వికసిత భారత్ లక్ష్యంగా విదేశీ పర్యటనకు బయల్దేరా
- ప్రఖ్యాత విద్యాసంస్థలను తెలంగాణకు తీసుకురావాలన్నదే లక్ష్యం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- యథావిధిగా అమెరికా పర్యటనకు వెళ్లాలని అధికారుల బృందానికి సీఎం ఆదేశం
- విద్యాసంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవాలని దిశానిర్దేశం

23న లండన్ నుంచి హైదరాబాద్‌కు తిరుగుపయనం



సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు విదేశాంగ శాఖ రాజకీయ అనుమతి నిరాకరించింది. దీంతో ఆయన తన పర్యటనను రద్దు చేసుకుని 23న తిరిగి రావాలని నిర్ణయించుకున్నారు. రాజకీయ దురుద్దేశాలతోనే కేంద్రం అనుమతి నిరాకరించిందని రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రఖ్యాత విద్యాసంస్థలను తెలంగాణకు తీసుకురావాలన్న లక్ష్యంతోనే విదేశీ పర్యటనకు బయల్దేరానని వివరణ. యథావిధిగా అధికారుల బృందం అమెరికా వెళ్లి విద్యాసంస్థలతో ఒప్పందాలు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రం నిర్ణయం రాష్ట్రంలో రాజకీయ రగడను సృష్టించింది. బీజేపీ కాంగ్రెస్ నేతల మధ్య పరస్పర ఆరోపణల పర్వం కొనసాగింది.

03



03

### మయన్మార్‌లోని బౌద్ధ ఆశ్రమంపై
## వైమానిక దాడి..

- ధ్యాన కార్యక్రమం జరుగుతుండగా బాంబు దాడి
- ఘోర పేలుడులో 14 మంది మృతి
- మరో 20 మందికి పైగా గాయాలు
- మృతుల్లో మహిళలు కూడా.. కొనసాగుతున్న సహాయక చర్యలు
- మండాలే సమీపంలో ఘటన.. వెలుగులోకి వచ్చిన వివరాలు
- మయన్మార్‌లో కొనసాగుతున్న అంతర్యుద్ధం
- సైన్యం దాడులపై బాధిత గ్రూపుల ఆరోపణలు

## రిజర్వేషన్ హటావో



- జంతర్ మంతర్ వద్ద భారీ స్థాయిలో నిరసన
- మోడీకి ఎంవోయూ ఇచ్చాకే కదులుతాం : ఆర్గనైజర్ హర్ష్ దూబే
- పలువురు అరెస్ట్.. భారీగా బలగాల మోహరింపు

03

## ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ఎంపిక వేగవంతం




- రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు
- అర్హులైన లబ్దిదారులను పారదర్శక ఎంపిక
- సెప్టెంబర్ 15 నాటికి తుది జాబితా సిద్ధం
- జగిత్యాల జిల్లా పర్యటనలో అధికారులతో సమీక్షా సమావేశం
- పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టమైన ఆదేశాలు

03

## రచ్చకెక్కిన కాంగ్రెస్
# రాజకీయాలు

### కూతురు వ్యాఖ్యలతో సురేఖ రాజీనామాకు ఎమ్మెల్యేల డిమాండ్


- గుర్తింపు కోసమే సుష్మిత తాపత్రయమా?
- నల్లగొండలో మంత్రి పదవి కోసం రాజగోపాల్‌రెడ్డి పట్టు..
- ఉమ్మడి ఆదిలాబాద్‌లో బాహాబాహీ..
- పీసీసీ పట్టించుకోవడం లేదని కార్యకర్తల ఆవేదన



**/హైదరాబాద్ ఆగస్టు 21 (మహాప్రభ)**

తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విబేధాలు మరోసారి రచ్చకెక్కాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎలా ఎన్నా వరంగల్, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలో ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు, నాయకులు బహిరంగ విమర్శలు చేసుకుంటున్నారు. ఒకవైపు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వ్యవహారం నడుస్తుండగానే మరోవైపు కొండా సురేఖ్ కూతురు సుష్మిత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీకి ఆజ్యం పోశాయి. మంత్రి పదవి కోసం రాజగోపాల్‌రెడ్డి రేవంత్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ ఒత్తిడి పెంచుతున్నారు. సుష్మిత కాంగ్రెస్‌పార్టీలో సీనియర్ నేత కాకపోయినా వరంగల్ జిల్లా రాజకీయాల్లో గుర్తింపు కోసమే

-మిగతా 3 లో



## చైనా మరో
# ఘనత

- ప్రపంచంలోనే అత్యంత పొడవైన సముద్రగర్భ హై-స్పీడ్ రైలు సొరంగం
- 21రోజుల్లోహై-ప్రెషర్ షీల్డ్ కట్టర్ పనులు పూర్తి

**జెజియాంగ్**

తూర్పు చైనాలోని జెజియాంగ్ ప్రావిన్స్‌లో ఉన్న నింగ్బో-జౌషాన్ రైల్వేలోని జింటాంగ్ సముద్రగర్భ సొరంగంలో కార్మికులు మరో ఘనత సాధించారు. 21 రోజుల పాటు అధిక నీటి పీడనంలో 104 షీల్డ్ కటింగ్ టూల్స్ తనిఖీ పనులు పూర్తి చేశారు. ప్రపంచంలోనే అత్యంత పొడవైన ఈ సముద్రగర్భ హై-స్పీడ్ రైలు సొరంగంలో ఇది ఒక ప్రధాన మైలురాయి. అంతేకాకుండా చైనా

-మిగతా 3 లో



## రాహుల్ తెలంగాణలో
# ధర్నా ఎప్పుడు..

- ఢిల్లీలో ఒక నీతి.. ఇక్కడో నీతా?
- రేవంత్‌రెడ్డి సర్కార్ లాఠీచార్జ్‌పై ఎందుకు ప్రశ్నించరు?
- విద్యార్థులపై నిజంగా ప్రేముంటే హైదరాబాద్‌లో ధర్నాకు రా..
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌కు ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

**హైదరాబాద్, హైదరాబాద్, ఆగస్టు 21 (మహాప్రభ)**

విద్యార్థుల కోసం ఢిల్లీలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ దమనకాండపై ఎప్పుడు ధర్నా చేస్తారో చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్‌ను ప్రశ్నిస్తూ బాధిత విద్యార్థులకు అండగా నిలుస్తున్నట్టు నాటకాలు ఆడే రాహుల్‌గాంధీ, తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ విద్యార్థులపై చేస్తున్న దమనకాండపై ఎందుకు మౌనంగా

-మిగతా 3 లో

# 21 మంది భారతీయులున్న నౌకపై ఇరాన్ దాడి..



**న్యూఢిల్లీ, ఆగస్టు 21 (మహాప్రభ)**
ఇరాన్ యుద్ధం కారణంగా హార్ముజ్ జలసంధి వద్ద నౌకల రవాణా నిలిచిపోయి, పరిస్థితి ఉద్రిక్తంగా మారిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో అనేక నౌకలపై ఇరాన్ సైన్యం దాడి చేసింది. వాటిలో భారతీయ నౌకలున్నాయి. అలాగే, భారతీయులున్న ఇతర దేశాల నౌకలు కూడా ఉన్నాయి.వాటిలో గత ఏప్రిల్‌లో భారతీయులున్న ఒక నౌకపై ఇరాన్ దాడి చేసింది. ఒక భారీ వాణిజ్య నౌకలో 22 మంది సిబ్బంది ఉండగా, అందులో 21 మంది భారతీయులున్నారు. ఈ నౌకపై ఇరాన్‌కు చెందిన సైన్యం అయిన ఐఆర్‌జీసీ (ఇరాన్స్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్) దాడి చేసింది. చిన్న చిన్న బోట్లలో వచ్చిన ఐఆర్‌జీసీ సిబ్బంది.. నౌకలపై దాడికి పాల్పడ్డారు. ఇది భారతీయ సిబ్బంది ఉన్న పనామా నౌక. ఈ దాడి ఘటన గత ఏప్రిల్ 22న జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాల్ని నౌకలోని సిబ్బంది వీడియో తీశారు.దీనికి సంబంధించిన వీడియోను ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్‌యూఐ) సంస్థ విడుదల చేసింది. ఇదొక ఇబ్బందికరమైన పరిస్థితి అని వ్యాఖ్యానించింది. ఇలాంటి సందర్భాల్లో జారీచేసే మార్గదర్శకాలు, సూచనలు నౌకలోని సిబ్బందిని రక్షించలేవని, నావికా దళాలు వారి భద్రతకు హామీ ఇవ్వాలని ఎఫ్ఎస్‌యూఐ వ్యాఖ్యానించింది. దాడి సమయంలో సిబ్బంది లోపల దాక్కున్న దృశ్యాలు వీడియోలో ఉన్నాయి. ఈ దాడి అనంతరం తాము రెండు విదేశీ నౌకల్ని దిగ్బంధించామని ఇరాన్ ప్రకటించింది. గత ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్ యుద్ధం ప్రారంభం కాగా.. అప్పటి నుంచి హార్ముజ్ జల సంధి వద్ద అనేక నౌకలపై ఇరాన్ దాడి చేసింది. కొన్నిసార్లు అమెరికా కూడా దాడికి పాల్పడింది. వాటిలో భారత నౌకలు కూడా దాడికి గురయ్యాయి. ఈ దాడుల్లో భారతీయులు సహా ఇతర దేశాల నౌకా సిబ్బంది కూడా మరణించారు.

# జ్ఞానేశ్ కుమార్ పర్యటనల ఖర్చు వెల్లడించలేం

**ఆర్‌టీఐ దరఖాస్తుకు ఈసీ సమాధానం**



**న్యూఢిల్లీ, ఆగస్టు 21 (మహాప్రభ)**
ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అధికారిక పర్యటనలు, ప్రజాధనంతో వాటికి అయిన ఖర్చుల వివరాలను వ్యక్తిగత సమాచారం అని పేర్కొంటూ సమాచార హక్కు చట్టం కింద వెల్లడించడానికి ఎన్నికల కమిషన్ నిరాకరించిందని రాజ్యసభ మాజీ సభ్యుడు సాకేత్ గోఖలే శుక్రవారం ఆరోపించారు. 2025 ఫిబ్రవరి 19న సీఈసీగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జ్ఞానేశ్ కుమార్ పర్యటనలు, ఇతర వాటికి ప్రభుత్వ నిధుల నుంచి అయిన ఖర్చుపై జూన్ 18న ఆర్టీఐ దరఖాస్తు చేసినట్టు గోఖలే తెలిపారు. జూలై 31న ఇచ్చిన సమాధానంలో ఆయన వ్యక్తిగత వివరాలను వెల్లడించలేమని అన్నారు. ప్రజాధ నంతో చేసిన ఖర్చును వ్యక్తిగత సమాచారం అని ఎలా అనగలరని, ప్రధాని ఖర్చును కూడా పార్లమెంట్‌లో వెల్లడించారని, జ్ఞానేష్ కుమార్ విషయంలో మాత్రం ప్రత్యేకత ఏందని ఆయన నిలదీశారు.

# పోలీస్‌స్టేషన్ వద్ద రాహుల్ ధర్నా

**న్యూఢిల్లీ, ఆగస్టు 21 (మహాప్రభ)**



సీజేపీ నిరసన సందర్భంగా తనపై పోలీసులు పెల్లెట్ గన్‌తో దాడి చేసినట్లు 19 ఏండ్ల సాహిల్ లోచబ్ అనే నిరసనకారుడు ఇచ్చిన ఫిర్యాదుపై ఢిల్లీ పోలీసులు శుక్రవారం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్‌స్టేషన్ బయట ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బైఠాయించి నిరసన తెలిపిన కొద్ది గంటలకే ఈ చర్య తీసుకున్నారు.అయితే ఈ ఎఫ్ఐఆర్‌లో ఏ వ్యక్తి పేరునూ నిందితుడిగా పేర్కొనలేదు. తాజా సమాచారం ప్రకారం బీఎన్ఎస్‌లోని సెక్షన్లు 118, 125 కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# హత్యకేసులో 105 ఏండ్ల వృద్ధుడికి బెయిల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 21 (మహాప్రభ)**



ఓ హత్య కేసులో దోషికి సుప్రీంకోర్టు అతని వయసును దృష్టిలో ఉంచుకుని పర్మనెంట్ బెయిల్ ఇస్తూ కేసును కొట్టేసింది.
పశ్చిమబెంగాల్‌కు చెందిన రసిక్ చంద్రా మొండల్ 1994లో హత్య కేసులో దోషిగా తేలడంతో జైలుకెళ్లాడు. సుప్రీంకోర్టులో సవాల్ చేస్తూ తనకు వృద్ధాప్య సమస్యలున్నాయని బెయిల్ ఇవ్వాలని కోరారు. చివరికి 2024 నవంబర్ 29న బెయిల్ ఇవ్వగా ఆయన బయటకొచ్చాడు.

# రాహుల్ గాంధీవి నీచ రాజకీయాలు..

**-పోలీస్ స్టేషన్‌లో ధర్నాపై జేపీ నడ్డా ధ్వజం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 21 (మహాప్రభ)**



కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్‌వి నీచ రాజకీయాలు అని, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని నడ్డా విమర్శించారు. గత నెలలో ఢిల్లీలో జరిగిన విద్యార్థుల నిరసన సందర్భంగా సాహిల్ అనే యువకుడికి పెల్లెట్ గాయాలయ్యాయని, దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ రాహుల్ గాంధీ.. ఢిల్లీలోని మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.అయితే, పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంతో ఆయన అక్కడే నిరసనకు దిగారు. ఆయనకు మద్దతుగా కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీ కూడా ఉన్నారు. అయితే, రాహుల్ చేస్తున్న నిరసనపై బీజేపీ ఘాటుగా స్పందించింది. రాహుల్ నీచ రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర మంత్రి జేపీ నడ్డా ధ్వజమెత్తారు. రాహుల్ అటెన్షన్, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని నడ్డా విమర్శించారు. విద్యార్థులకు న్యాయం చేయాలనేది రాహుల్ ఉద్దేశం కాదని, ప్రచారం కోసం, డైవర్షన్, అటెన్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. వందేమాతరం గేయం వివాదంలో కాంగ్రెస్ పొరపాటుపై ప్రజల దృష్టి మళ్లించేందుకు రాహుల్‌ఈ నిరసన చేస్తున్నారని నడ్డా ఆరోపించారు. దేశం మొత్తం ఆయన నీచ రాజకీయాల్ని గమనిస్తోందన్నారు. విద్యార్థులపై దాడి అంశంపై సుప్రీంకోర్టుతోపాటు ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు విచారణ జరుపుతున్నారని, అయినప్పటికీ రాహుల్ గాంధీ నిరసన తెలియజేయడంలో అర్థం ఏంటని నడ్డా ప్రశ్నించారు.

# ఏడాది ప్రాక్టీస్ చాలు..

**-లా గ్రాడ్యుయేట్లకు సుప్రీం ఉపశమనం**



**న్యూఢిల్లీ, ఆగస్టు 21 (మహాప్రభ)**
లా గ్రాడ్యుయేట్లకు సుప్రీంకోర్టు పెద్ద ఉపశమనం కలిగించింది. జ్యుడీషియల్ పరీక్ష రాసేందుకు న్యాయవాదిగా తప్పనిసరిగా మూడేండ్లు న్యాయవాద వృత్తిని చేసి ఉండాలనే నిబంధనను సడలించింది. దానిని ఏడాదికి తగ్గించినట్టు ప్రకటించింది. అయితే ఎన్నికైన అభ్యర్థులు జ్యుడీషియల్ అకాడమీలో శిక్షణ, తర్వాత ఏడాది పాటు క్లర్క్‌షిప్ చేయాలని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్‌లు ఎంజీ మసీహ్, కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం 2:1తో భిన్న నిర్ణయాన్ని ప్రకటించాయి.ప్రాథమిక స్థాయి జ్యుడీషియల్ పరీక్ష రాసేందుకు అభ్యర్థులు తప్పనిసరిగా మూడేండ్ల పాటు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసి ఉండాలని అప్పటి చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం గత ఏడాది మే 20న ప్రకటించి, దానిని అమలు చేస్తున్నది. అయితే దానిని మార్పు చేస్తూ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం తీర్పు చెప్పింది.

# దేశంలో పెరిగిపోతున్న చక్కెర ధరలు..

**ఇథనాల్ ఉత్పత్తే కారణమా..**
**కేంద్రం సమాధానమిదే**

**న్యూఢిల్లీ, ఆగస్టు 21 (మహాప్రభ)**
దేశంలో చక్కెర ధరలు ఇటీవలి కాలంలో భారీగా పెరిగిపోతున్నాయి. నెల రోజుల్లో దాదాపు రూ.10 వరకు పెరిగినట్లు అంచనా. అయితే, చక్కెర ధరలు పెరగడానికి ఇథనాలే కారణమనే ప్రచారం జరుగుతోంది. దీనిపై కేంద్రం స్పందించింది. ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, చక్కెర ధరల పెంపునకు, ఇథనాల్‌కు సంబంధం లేదని కేంద్ర వినియోగదారులు వ్యవహారాలు, ఆహారం, సరఫరా శాఖ తెలిపింది.ఈ మేరకు శుక్రవారం దీనిపై ఒక ప్రకటన చేసింది. ప్రస్తుతం దేశంలో చక్కెర ధరల పెరుగుదలకు గల కారణాలను వివరించింది. చక్కెర



ఉత్పత్తి తగ్గిపోవడం, పండుగల సీజన్ కావడంతో డిమాండ్ భారీగా పెరగడం, వాతావరణ సమస్యల కారణంగా పంట నష్టపోవడం, అంతర్జాతీయంగా సరఫరా వ్యవస్థ కఠినంగా మారడం వంటి కారణాల వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని కేంద్రం చెప్పింది. ఇథనాల్ ఉత్పత్తికి, చక్కెర ధరల పెరుగుదలకు సంబంధం లేదని స్పష్టం చేసింది. గత జూలై 20న కిలో చక్కెర ధర సగటున కేజీకి రూ.48.18 పైసలు ఉండగా, ప్రస్తుతం కేజీ ధర రూ.55.70గా ఉంది. చక్కెరను ఇథనాల్ ఉత్పత్తికి తరలిస్తున్నారు అనే అంశంపై కూడా కేంద్రం వివరణ ఇచ్చింది. నిజానికి ఇటీవలి కాలంలో ఇథనాల్ కోసం చక్కెరను తగ్గించడం తగ్గిపోయిందని తెలిపింది. 2022-23లో 12 శాతం చక్కెరను తరలించగా, 2025-26లో 9 శాతం చక్కెరను తరలించామని వెల్లడించింది. దాదాపు మూడోవంతు ఇథనాల్‌ను మొక్కజొన్న వంటి పంటల నుంచి ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపింది. చక్కెర కొరత, ధరల పెరుగుదల వంటి పరిస్థితిని ఎదుర్కోవడానికి చక్కెర నిల్వలపై పరిమితి విధించామని, అలాగే దిగుమతులపై పన్నులు తగ్గించాని కూడా పేర్కొంది. ఇదే సమయంలో అధికారులు స్టాక్ నిల్వలను తరచూ తనిఖీ చేయాల్సిందిగా ఆదేశించామని వివరించింది.

# మెటా సీఈవో కొత్త ఇంటి ప్రత్యేకతలివే..!

**19వ శతాబ్దపు భవంతికి 335 కోట్లు..**

**న్యూఢిల్లీ, ఆగస్టు 21 (మహాప్రభ)**
మెటా కంపెనీ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ కొత్త ఇల్లు కొన్నాడు. ఐర్లాండ్‌లోని పురాతనమైన చిన్న భవంతిని కళ్లు చెదిరే ధరకు సొంతం చేసుకున్నాడీ సాంకేతిక దిగ్గజం. 19వ శతాబ్దం నాటి ఈ బంగళాను జుకర్‌బర్గ్ -- ప్రిసిల్లా దంపతులు 30 మిలియన్ యూరోలు (భారతీయ కరెన్సీలో రూ. 335 కోట్లు)కు కొన్నట్టు సమాచారం. 'స్ట్రాన్‌కల్లి క్యాస్లే'గా పిలిచే ఈ భవంతి 440 ఎకరాల ఎస్టేట్‌లో ఉంది.సోషల్ మీడియా సంస్థలతో కోట్లు ఆర్జిస్తున్న మార్క్ జుకర్‌బర్గ్ తన రేంజ్‌కు తగ్గట్టే ఖరీదైన భవంతిని కొన్నాడు. ఐర్లాండ్‌లోని ఓ పురాతనమైన భవంతిని అతడు రూ.335 కోట్లు వెచ్చించి మరీ దక్కించుకున్నాడు. డబ్లిన్‌లోని మెటా కార్యాలయానికి 200 కిలోమీటర్ల దూరంలో ఉంది భవనం. ఈ పురాతన ఇంటిని జాగ్రత్తగా చూసుకునేందుకు, ఐర్లాండ్‌లో గడిపేందుకు జుకర్‌బర్గ్ కుటుంబం





ఆతృతగా ఉంది. ఇక్కడే మెటా అంతర్జాతీయ ప్రధాన కార్యాలయం ఉంది. అందుకే వీరు ఐర్లాండ్‌తో భారీ ధరకు క్యాస్లేను కొన్నారు అని జుకర్‌బర్గ్ మీడియా ప్రతినిధి పేర్కొన్నారు.
స్థానిక ఐరిష్ టైమ్స్ కథనం ప్రకారం కొన్నివారాల క్రితం జుకర్‌బర్గ్ -- ప్రిసిల్లా దంపతులు మార్కెట్ ధరకు ఈ క్యాస్లేను కొన్నారు. అయితే.. వీరు రూ.335 కోట్లతో పురాతన భవంతిని కొన్నట్టు ఇంకా ర్లాండ్ ప్రాపర్టీ ప్రైస్ రిజిస్టర్‌లో మాత్రం నమోదు కాలేదు.
ప్రత్యేకతలివి..
జుకర్‌బర్గ్ కొన్న క్యాస్లేకు చాలా ప్రత్యేకతలున్నాయి. 19వ శతాబ్దంలో పైన్ సోదరులు దీన్ని డిజైన్ చేశారు. నది బ్యాక్ వాటర్ సమీపంలో.. ప్రకృతి అందాలతో అలరారే ఈ భవనాన్ని 1830లో జాన్ కీలీ అనే మాజీ ఎంపీ కోసం వీరు రూపొందించారు. దాదాపు 16,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే ఈ భవంతిలో.. కిచెన్ గది నుంచి డైనింగ్ హాల్‌కు వెళ్లడానికి కనీసం నాలుగున్నర నిమిషాలు పడుతుందట.25 ఏళ్లుగా ఈ క్యాస్లేలో నివాసం ఉన్న ర్యాబ్ క్యాపిటల్ సహ వ్యవస్థాపకుడు మైఖేల్ అలెన్ బక్లీ .. ఇటీవలే దీన్ని జుకర్‌బర్గ్‌కు అమ్మాడు. అమెరికాలోనే సొంతిల్లు ఉన్నప్పటికీ.. తరచూ ఐర్లాండ్ వెళ్లాల్సి రావడంతో అక్కడే ఇల్లు కొంటే బెటర్ అనుకున్నాడు జుకర్‌బర్గ్. గత వేసవి నుంచి ప్రయత్నించిన అతడు.. చివరకు మూడొందల కోట్లకు చిన్నపాటి రాజ భవనాన్ని పట్టేశాడు.

# 'హిజ్రా'లా వచ్చి లైంగిక దాడి



**ముంబై ఆగస్టు 21 (మహాప్రభ)**
ముంబైలో హిజ్రా వేషంలో ఇంట్లోకి చొరబడి లైంగిక దాడికి పాల్పడిన అనిల్ షిండే(30) అనే యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. సంతానం కలిగించేందుకు పూజలు చేయడానికి వచ్చానని అతను ఆ మహిళను నమ్మించినట్లు సమాచారం. ఆ తర్వాత ఆమెపై లైంగికదాడికి పాల్పడి, ఆ ఇంట్లోని రూ.2000 నగదు తీసుకుని పారిపోయాడని పోలీసులు తెలిపారు.ఈ ఘటన బుధవారం మధ్యాహ్నం పొవాయ్ ప్రాంతంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షిండే చీర కట్టుకుని, తాను హిజ్రానని చెబుతూ, ఆ మహిళ ఇంట్లోనికి ప్రవేశించి లైంగిక దాడికి పాల్పడ్డాడు. సీసీటీవీ ఆధారంగా పోలీసులు నిందితుడు షిండే పరారైన ఆటోను గుర్తించారు. తరువాత అతనిని కల్వా ప్రాంతంలో అరెస్ట్ చేశారు.

# ఆర్ఎస్ఎస్‌పై ఆంక్షలు విధించండి

**-ఆ సంస్థ నాయకులకు ఎలాంటి మర్యాదలూ ఇవ్వొద్దు**
**-యూఎస్ సంస్థ డిమాండ్**

**వాషింగ్టన్, ఆగస్టు 21 (మహాప్రభ)**



భారత్‌కు చెందిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై ఆంక్షలు విధించాలని మత స్వేచ్ఛపై అమెరికా ఏర్పాటుచేసిన సలహా మండలి అధికారులు యూఎస్ ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా ఆ సంస్థ నాయకులతో ఎలాంటి దౌత్యపరమైన మర్యాదలు పాటించ వద్దని, ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించవద్దని విజ్ఞప్తి చేశారు.యూఎస్ కమిషన్ ఆన్ ఇంటర్నేషనల్ రిలీజియస్ ఫ్రీడమ్ (యూఎస్‌సీఐఆర్ఎఫ్) చైర్‌పర్సన్ ఆసిఫ్ మహ్మద్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఆర్ఎస్ఎస్ సభ్యుడేనని, అది ఒక గొడుగు సంస్థ అని తెలిపారు. దాని ఉప సంస్థలు మతపరంగా అల్పసంఖ్యాక వర్గాలపై దాడులకు పాల్పడ్డాయని ఆరోపించారు. ఈనెల 29న న్యూయార్క్‌లో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ యూఎస్ పర్యటనకువెళ్తున్న క్రమ ంలో మహమూద్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# సరిహద్దుల భద్రతే దేశ భద్రత

మొదటి తరువాయి

అన్నారు. భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుపై కంచె వేయడానికి అవసరమైన భూమిని ఇవ్వాలని గత ముఖ్యమంత్రి మమతా బెనర్జీని పదేపదే అభ్యర్థించినా ఆమె అందించలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. బీఎస్ఎఫ్ ద్వారా సరిహద్దు కంచెలు ఏర్పాటు చేయడానికి మమతా బెనర్జీకి నా ఆసక్తితో కూడిన అభ్యర్థనలు చెవిటి చెవులకు పడ్డాయి. 2014 నుంచి సరిహద్దు భద్రతను బలోపేతం చేయడానికి 1129 ఎకరాల భూమిని అడుగుతున్నాను. అధికారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే ఆ భూమి మాకు లభించిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో గత ముఖ్యమంత్రులు ఎవరూ శాస్త్ర సీమా బల్ లేదా బీఎస్ఎఫ్ కార్యక్రమాలకు హాజరు కాలేదని చెబుతూ బెంగాల్ ముఖ్యమంత్రి సుబేందు అధికారిని ఆయన అభినందించారు. శాస్త్ర సీమా బల్ ఏ రాజకీయ సంస్థ కాదని చెబుతూ గత ముఖ్యమంత్రులు సరిహద్దు దళాల వేడుకలకు దూరంగా ఉండటం తప్పుడు సంకేతాలు ఇచ్చిందని ఆయన అన్నారు. దేశం స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి గత ప్రభుత్వాలు జాతీయ గీతం వందేమాతరంకు తగిన గౌరవం ఇవ్వకపోవడంపై తాను విచారిస్తున్నానని కూడా చెప్పారు. ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రెడ్ ఫోర్ట్ వద్ద వందేమాతరం పూర్తి వెర్షన్ పాడే వరకు భారతదేశంలో ఎన్నడూ పాడలేదు.

# తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

మరోవైపు, ఆంధ్రప్రదేశ్ లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఏలూరు, పోలవరం ప్రాంతాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. అలాగే కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, మిగిలిన కోస్తా జిల్లాల్లో చెదురుమదురు జల్లులు పడతాయని వివరించింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

# ఇమ్రాన్ ఖాన్ జైలులో ఉండటమే సురక్షితం..!


**-నిర్ధారించిన వైద్యులు, హాస్పిటల్ నుంచి జైలుకు తరలింపు**
**-కట్టుదిట్టమైన భద్రత మధ్య జైలుకు పయనం**
**-సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రత్యేక వైద్య సేవలు**
**-2023 ఆగస్టు నుంచి జైలు జీవితం**
**-తనపై కేసులు రాజకీయ ప్రేరేపితమన్న ఇమ్రాన్ ఖాన్**
**-ఆరోపణలను ఖండించిన పాకిస్థాన్ ప్రభుత్వం**



పాకిస్తాన మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను( 73) ఇస్లామాబాద్‌లోని షిఫా ఇంటర్నేషనల్ హాస్పిటల్ నుండి తిరిగి అడియాలా జైలుకు తరలించినట్లు ఆయన పార్టీ 'పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్' ప్రతినిధి ఒకరు తెలిపారు.
ఆరోగ్య సమస్యల నేపథ్యంలో ఆయనకు ప్రత్యేక వైద్య సేవలు అందించాలని సుప్రీంకోర్టు ఆదేశించడంతో వైద్య పరీక్షల కోసం అర్ధరాత్రి వేళ ఆయనను షిఫా ఇంటర్నేషనల్ తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు పూర్తయ్యాక ఆయనను కస్టడీలో ఉంచడం సురక్షితమని వైద్యులు నిర్ధారించడంతో ఆయనను అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య తిరిగి జైలుకు తీసుకువచ్చి, ఆయన సెల్‌కు తరలించారని పాకిస్థాన్ మీడియా నివేదించింది. కాగా, ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టు నుండి జైలులో ఉన్నారు. తనపై నమోదైన కేసులు రాజకీయ ప్రేరేపితమని ఆయన అంటున్నారు. అయితే, ప్రభుత్వం ఈ ఆరోపణను ఖండిస్తోంది.

# మయన్మార్‌లోని బౌద్ధ ఆశ్రమంపై వైమానిక దాడి..

న్యూఢీల్లి



మయన్మార్‌లో దారుణ ఘటన జరిగింది. ఒక బౌద్ధ ఆశ్రమంపై మయన్మార్ సైన్యం జరిపిన వైమానిక దాడిలో 14 మంది మరణించారు. మరో 20 మంది వరకు గాయపడ్డారు. ఈ ఘటన మయన్మార్‌లోని రెండో పెద్ద పట్టణమైన మండాలేకు సమీపంలో ఉన్న సగెయింగ్ రీజన్, మ్యాయుంగ్ టౌన్‌షిప్ పరిధిలోని స్వెల్ లే హో గ్రామంలో జరిగింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 9.00 గంటలకు ఈ దాడి జరిగింది. మ్యాయుంగ్ టౌన్‌షిప్‌కు సంబంధించిన రక్షణ వ్యవహారాలు చూసే సీడీఎస్ఓఎం అనే సంస్థ తరఫున న్యాయ్ ఊ అనే ప్రతినిధి ఈ వివరాల్ని వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం ఇక్కడి ఆశ్రమంలో ధ్యానానికి సంబంధించిన కార్యక్రమం జరుగుతుంది. ఇది వారం రోజులపాటు జరిగే ప్రత్యేక కార్యక్రమం. దీనికోసం అందరూ సమావేశమై ఉండగా, మయన్మార్ సైన్యం వైమానిక దాడి జరిపింది. ఆశ్రమం మధ్యలో బాంబు జారవిడిచింది. దీంతో భారీ పేలుడు కారణంగా 14 మంది మరణించారు. మరో 20 మంది గాయపడ్డారు. ఈ ఘటనలో మరణించిన వారిలో మహిళలు కూడా ఉన్నారు. మృతులు, క్షతగాత్రులకు సంబంధించిన పూర్తి వివరాలు, ప్రస్తుతం వారి పరిస్థితికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. మయన్మార్‌లో కొంత కాలంగా తీవ్ర సంక్షోభం, అంతర్యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఆధీనంలోని ఆర్మీకి, అలాగే ప్రజాస్వామ్య సంఘాలకు, మతపరమైన, సంప్రదాయపరమైన సాయుధ బలగాలకు మధ్య ఘర్షణ ఏళ్లుగా కొనసాగుతోంది. దీంతో తరచూ ఆర్మీ, వేరే సంస్థల వారిపై దాడులు చేస్తోందని బాధిత గ్రూపులు ఆరోపిస్తున్నాయి

# చైనా మరో ఘనత

మొదటి తరువాయి

స్వతంత్రంగా అభివృద్ధి చేసిన సాంకేతికత, సుదీర్ఘమైన, అత్యధిక పీడనంతో కూడిన వాస్తవ ప్రపంచ పరీక్షలో ఉత్తీర్ణత సాధించింది.
11.21 కిలోమీటర్ల షీల్డ్ విభాగాన్ని కలిగి ఉన్న 16.18 కిలోమీటర్ల జింటాంగ్ సొరంగం, నింగ్బో-జౌషాన్ హై-స్పీడ్ రైల్వేలో అత్యంత కీలకమైన భాగం. ఇది ప్రధాన ఓడరేవు నగరమైన నింగ్బోను, దానికి తూర్పున ఉన్న జౌషాన్ దీవులతో కలుపుతుంది. ప్రస్తుతం, రోడ్డు లేదా ఫెర్రీ మార్గంలో ఈ ప్రయాణానికి 1.5 నుంచి 2 గంటల సమయం పడుతుంది. రైల్వే ప్రారంభమైన తర్వాత, ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ నిడివి 26 నిమిషాలకు తగ్గుతుంది. నింగ్బో , జౌషాన్ ద్వీపాల తీరాల నుంచి రెండు అతిపెద్ద వ్యాసం గల షీల్డ్ యంత్రాలు ఒకదానికొకటి ఎదురుగా సొరంగం తవ్వుతున్నాయి. ఖండాంతర అంచు వైపున ఉన్న "యోంగ్‌జౌ" షీల్డ్ యంత్రం, మార్గంలో దాదాపు 70 శాతం అయిన 4,940 మీటర్ల దూరాన్ని, అంటే ఒకదాని తర్వాత ఒకటిగా ఉండే మెత్తని, గట్టి రాతి పొరల గుండా తవ్వాల్సి ఉంటుందని ఈ సొరంగం నిర్మాణ సంస్థ అయిన చైనా రైల్వే 14వ బ్యూరో గ్రూప్ కంపెనీ తెలిపింది. రాతి బలం 191 మెగాపాస్కల్స్ (ఎంపీఏ)కు చేరుకుంటుంది, ఇది జియోమెకానికల్ రాతి వర్గీకరణలో "అధిక బలం" నుంచి "చాలా అధిక బలం" వర్గంలోకి వస్తుంది. దీనివల్ల కట్టర్‌లు తీవ్రంగా అరిగిపోతాయి. సముద్ర మట్టానికి 92 మీటర్ల దిగువన ఉన్న దాని అత్యంత లోతైన ప్రదేశంలో నీరు, నేల ఒత్తిడి 8.5 బార్‌కు చేరుకుంటుంది, అందులో 2,000 మీటర్ల పొడవునా ఈ ఒత్తిడి 6 బార్‌ను మించి ఉంటుంది. ఇంతటి తీవ్రమైన ఒత్తిడిలో కట్టర్‌లను మార్చడం షీల్డ్ టన్నెలింగ్‌లో అత్యంత కఠినమైన సవాళ్లలో ఒకటిగా విస్తృతంగా పరిగణించబడుతుందని కంపెనీ తెలిపింది.

# సీఎం అమెరికా పర్యటనకు కేంద్రం నో

**-ముఖ్యమంత్రి హోదాకు పర్యటన ఉద్దేశానికి పొంతన లేదని వివరణ**
**-సీఎం రేవంత్‌రెడ్డి విస్మయం**
**- 23న లండన్ నుంచి హైదరాబాద్‌కు తిరుగుపయనం**
**- రాజకీయ కారణాలతోనే అనుమతి నిరాకరించారు**
**-అయినా.. కేంద్రం ఆదేశాలను గౌరవిస్తా**
**- తెలంగాణ అభివృద్ధి, వికసిత భారత్ లక్ష్యంగా విదేశీ పర్యటనకు బయల్దేరా**
**- ప్రఖ్యాత విద్యాసంస్థలను తెలంగాణకు తీసుకురావాలన్నదే లక్ష్యం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**
**- యథావిధిగా అమెరికా పర్యటనకు వెళ్లాలని అధికారుల బృందానికి సీఎం ఆదేశం**
**- విద్యాసంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవాలని దిశానిర్దేశం**



/హైదరాబాద్
కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ అనుమతి నిరాకరించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దయింది. ముఖ్యమంత్రి నేతృత్వంలో ని ప్రతినిధి బృందం యూకే, అమెరికా దేశాల పర్యటనకు వెళ్లాల్సి ఉండగా, రాజకీయ కోణంలో అనుమతి నిరాకరించినట్లు కేంద్రం తెలియజేసిన నేపథ్యంలో రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు. రాజకీయ కారణాలతో అనుమతి నిరాకరించడంపై ముఖ్యమంత్రి తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధి, విద్యా రంగ పురోగతికి, అలాగే వికసిత భారత్ నిర్మాణానికి ఈ పర్యటన తోడ్పాటునందిస్తుందని ఆయన కేంద్ర నిర్ణయాన్ని గౌరవిస్తూ లండన్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి రావాలని, బోస్టన్, అమెరికా పర్యటనకు వెళ్లకూడదని సీఎం నిర్ణయించుకున్నారు. విధి, విధానాలు, ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి యూకే, అమెరికా పర్యటనకు రాష్ట్రం కేంద్ర అనుమతి కోరింది. తొలుత యూకే పర్యటనకు మాత్రమే అనుమతి లభించింది. అధికారిక ప్రతినిధి బృందం యూకేకు చేరుకున్న తర్వాత ఆ అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వడం లేదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసింది.

ప్రఖ్యాత విద్యా సంస్థలను భారత్‌కు, తెలంగాణకు తీసుకురావాలన్నదే ధ్యేయం

కేంద్ర నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందిస్తూ ఈ పర్యటన ఉద్దేశం ఒక్కటే, కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యా విధానంలో భాగంగా ప్రపంచంలోని ప్రఖ్యాత విద్యా సంస్థలను భారత్‌కు, తెలంగాణకు, హైదరాబాద్‌కు తీసుకురావాలన్నదే తన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి విద్యాసంస్థల నుంచి విద్య, నైపుణ్యాలు, శిక్షణ పొందాలన్న మన యువత ఆకాంక్షలకు ఇవి సమాధానంలో నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. దేశ నిర్మాణం, యువత భవిష్యత్ విషయానికి వస్తే అందరూ రాజకీయా లు, ఎన్నికలకు అతీతంగా ఆలోచించాలని తాను ఎప్పుడూ విశ్వసిస్తానని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. వివిధ విశ్వవిద్యాలయాలతో ఇప్పటికే సంప్రదింపులు జరిపిన నేపథ్యంలో అమెరికా పర్యటనకు సంబంధించిన కార్యక్రమాలను అధికారుల బృందం కొనసాగించాలని, ఆయా విశ్వవిద్యాలయాలతో అవసరమైన అన్ని అవగాహన ఒప్పందాలు (ఎమ్ఓయూ) భాగస్వామ్య ఒప్పందాలను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతామని సీఎం తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి హెచ్‌సియు, జెఎన్‌టియుల తదితర విశ్వవిద్యాలయాల ఏర్పాటు హైదరాబాద్‌ను అత్యుత్తమ మానవ వనరుల కేంద్రంగా మార్చిందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఒక పాఠశాల ప్రపంచానికి నాయకత్వం వహించగలమని నిరూపించిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అక్కడి నుంచి ప్రపంచంలో ని గొప్ప టెక్ నాయకులు కొందరు రూపొందారన్నారు. ఐఐటి, ఐఐఎస్సి, ఐఐఐటి, బిట్స్ పిలాని వంటి సంస్థల ఏర్పాటుతో హైదరాబాద్ అగ్రశ్రేణి కార్పొరేషన్లు, వాటి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను ఆకర్షించగలిగిందని ఆయన అన్నారు. ఇప్పుడు ప్రపంచంలో ని ప్రఖ్యాత విద్య, నైపుణ్య సంస్థలకు హైదరాబాద్‌ను కేంద్రంగా తీర్చిదిద్ది, 21వ శతాబ్దపు మన ప్రగతి ప్రయాణానికి శక్తినిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం యూకేలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, లండన్ బిజినెస్ స్కూల్, యూనివర్సిటీ ఆఫ్ లండన్ తదితర సంస్థలను సందర్శించి, వాటి ప్రతినిధులతో సమావేశాలు కొనసాగించనున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ప్రముఖ క్రీడా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి రంగ నాయకులతో సమావేశమై, తెలంగాణతో భాగస్వామ్యాలను అధికారికం చేసేందుకు ఈ పర్యటనలో ప్రయత్నిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌ను ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్నదే తన సంకల్పమని ఆయన తెలిపారు. ఒక సాధారణ భారతీయుడు హైదరాబాద్‌లోనే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ లేదా ఎంఐటీ, ఎల్‌బిఎస్, ఎల్ఎస్‌ఈల వంటి ప్రపంచ స్థాయి సంస్థల నుంచి విద్య, సర్టిఫికేషన్ పొందగలగాలని ఆయన అన్నారు. ఎందుకంటే చాలామంది నాయకులు త మ పిల్లలను విదేశాలకు పంపాలని కోరుకుంటార ని, కానీ,తాను ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా సం స్థలను భారత్‌కు తీసుకురావాలని అభిలషిస్తున్నానని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ఎంపిక వేగవంతం

**- రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు**
**- అర్హులైన లబ్ధిదారులను పారదర్శక ఎంపిక**
**- సెప్టెంబర్ 15 నాటికి తుది జాబితా సిద్ధం**
**- జగిత్యాల జిల్లా పర్యటనలో అధికారులతో సమీక్షా సమావేశం**
**- పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టమైన ఆదేశాలు**

న్యూఢీల్లి
అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కులం, మతం, రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడత ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి, సెప్టెంబర్ 15 నాటికి తుది జాబితాను సిద్ధం చేయాలని నిర్దేశించారు. అర్హత ఉన్న ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరగకూడదని, రాజకీయ ప్రమేయం లేకుండా నిబంధనల ప్రకారమే ఎంపిక ప్రక్రియ సాగాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని మంత్రి స్పష్టం చేశారు.
సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జగిత్యాల జిల్లాలో నిర్వహించిన ఈ సమీక్షా సమావేశం మంత్రి పర్యటనలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

# రచ్చకెక్కిన కాంగ్రెస్ రాజకీయాలు

మొదటి తరువాయి

ముఖ్యమంత్రిని టార్గెట్ చేసినట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో చాలాచోట్ల గ్రూపు రాజకీయాలు, ఆధిపత్య పోరు, ఎమ్మెల్యేలు, మంత్రులు, డిసిసి అధ్యక్షులు, సీనియర్ నేతలు, కొత్త, పాత నేతల మధ్య సమన్వయలోపం ఆ పార్టీ అధిష్టానాన్ని ఇరకాటంలో పడేస్తోంది. మంత్రి పదవుల విషయంలో ఎమ్మెల్యేలు, కొంతమంది నేతలు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్లు తమకే కేటాయించాలని ఒత్తిడులు చేయడం, తమకు గుర్తింపు ఇవ్వడం లేదని మరికొందరు ఇలా అసంతృప్తులు రాజేస్తున్నారు. అయితే తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువని, ఇలాంటివి వచ్చి పోతుంటాయని, త్వరలోనే అన్ని సర్దుకుంటాయని ఆపార్టీ నేతలు అంటున్నారు. అందుకే కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం లైట్‌గా తీసుకుందా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇవి టీ కప్పులో తుఫాన్ లాంటివి పలువురు నేతలు అంటున్నారు. లైట్‌గా తీసుకుంటే దీని ప్రభావం భవిష్యత్తులో కాంగ్రెస్‌పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడడానికి అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.
వరంగల్‌లో మంట లేపిన సుష్మిత వ్యాఖ్యలు ..
ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరకాల ఎమ్మెల్యే టికెట్ వ్యవహారంతో మొదలైన వివాదం, మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత చేసిన సంచలన వ్యాఖ్యలతో తీవ్ర దుమారం రేపింది. తన టార్గెట్ కాంగ్రెస్ పార్టీ కాదని, కేవలం సీఎం రేవంత్ రెడ్డి మాత్రమేనని కొండా సుష్మిత చెప్పి మరింత వేడెక్కించారు. ఈ విషయాన్ని టీపీసీసీతో పాటు కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. సుష్మిత వ్యాఖ్యలు తనకు సంబంధం లేదని మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చినప్పటికీ, ఎమ్మెల్యేలు వాటిని తిరస్కరిస్తున్నారు. సంబంధం లేనప్పుడు ఎందుకు ఖండించలేదని ప్రశ్నిస్తూ, 20 నుంచి 30 మంది ఎమ్మెల్యేలు సీఎల్పీ వేదికగా అత్యవసరంగా సమావేశం అయ్యారు. కొండా సురేఖ కుంటుంబం మొత్తాన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వరంగల్ జిల్లా నేతలు డిమాండ్ చేస్తూ టీపీసీసీకి తీర్మానం పంపినట్లు సమాచారం. చర్య తీసుకునేవరకు కాంగ్రెస్ అధిష్టానం వెళ్లే అవకాశం ఉండదని అంటున్నారు. సుష్మిత వ్యాఖ్యలు పార్టీలో టీ కప్పులో తుఫాన్ లాంటివని కొంతమంది కొట్టిపారేస్తున్నారు. అదే సందర్భంలో కొండా సురేఖతో ఉమ్మడి వరంగల్ నేతలకు పొసగడం లేదు.
నల్లగొండలో రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలు దుమారం..
నల్లగొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్.కు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఒకరంటే ఒకరికి గిట్టని స్థితి. మంత్రి పదవి విషయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సీఎంను బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఆయనపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామేల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మధ్య విభేదాలతో మిర్యాలగూడ కాంగ్రెస్ కార్యకర్తలు నలిగిపోతున్నారు.

# రిజర్వేషన్ హటావో

**- జంతర్ మంతర్ వద్ద భారీ స్థాయిలో నిరసన**
**- మోడీకి ఎంవోయూ ఇచ్చాకే కదులుతాం : ఆర్గనైజర్ హర్ష్ దూబే**
**- పలువురు అరెస్ట్.. భారీగా బలగాల మోహరింపు**




నేషనల్ బ్యూరో:
ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో సీజేపీ నిరసనలు మర్చిపోక ముందే.. మరోసారి నిరసనలు దద్దరిల్లాయి. కుల ఆధారిత రిజర్వేషన్లు, యూజీసీ ఈక్విటీ నిబంధనలకు వ్యతిరేకంగా శుక్రవారం నాడు 'రిజర్వేషన్ హటావో' పేరుతో ఇక్కడ భారీ నిరసన జరిగింది.
'రిజర్వేషన్ రీఫామ్ ఆందోళన్' పేరుతో జరిగిన ఈ ఆందోళనలో భారీ సంఖ్యలో నిరసనకారులు పాల్గొన్నారు. ఈ నిరసనలను కట్టడి చేసేందుకు ఢిల్లీ పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్), ఐటీబీపీ బలగాలను భారీగా మోహరించారు. అన్రిజర్వ్‌డ్ వర్గానికి చెందిన ఆందోళనకారులు.. తాము ప్రస్తుతం అమలులో ఉన్న కులం ఆధారిత రిజర్వేషన్లు, యూజీసీ నిబంధనలకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసనలు చేస్తున్నామని స్పష్టం చేశారు. నీట్ అభ్యర్థి హర్ష్ దూబే నేతృత్వంలో జరుగుతున్న ఈ ఆందోళనకు రాజస్థాన్‌కు చెందిన జనరల్ సేన, చాణక్య సేనతోపాటు కర్ణి సేన కూడా మద్దతు ప్రకటించాయి. రిజర్వేషన్లు ఆర్థికస్థితిపై ఆధారపడి ఉండాలన్న నిరసనకారులు.. యూజీసీ నిబంధనలకు కూడా వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కూడా వెనక్కు తీసుకోవాలని కొందరు డిమాండ్ చేశారు. ఈ చట్టాన్ని తీవ్రంగా దుర్వినియోగం చేస్తున్నారని, ఇలా జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని వాళ్లు చెప్పారు.
వేదిక విషయంలో కన్ఫ్యూజన్
ఈ నిరసనలు చేస్తున్న వేదికపై కొంత అయోమయం కలిగించింది. జంతర్ మంతర్ వద్ద నిరసన చేయడానికి అనుమతి ఇవ్వలేదని ఢిల్లీ పోలీసులు చెప్పగా.. తాము అక్కడే నిరసన మొదలుపెట్టామని, తమకు అనుమతి ఇచ్చే వరకు ఇక్కడే ఉంటామని ఆర్గనైజర్లు స్పష్టం చేశారు. తమ నిరసనలో పాల్గొనేందుకు వస్తున్న చాలామందిని పోలీసులు అడ్డుకుంటున్నారని హర్ష్ దూబే ఆరోపించారు. జంతర్ మంతర్ వద్ద నిరసనకు అనుమతి కోరుతూ గంటల తరబడి పోలీసులతో చర్చలు జరిపామని, చివరకు తమను రామ్‌లీలా మైదానానికి వెళ్లాలని వాళ్లు చెప్పారని ఆయన తెలిపారు. చివరకు జంతర్ మంతర్ వద్దనే నిరసన చేసుకునేందుకు అనుమతి లభించినట్టు తెలుస్తోంది. దీనిపై కూడా కొందరు విమర్శలు చేస్తున్నారు. సీజేపీ నిరసనలకు 3 గంటల్లోనే అనుమతి లభించిందని, కానీ 30 రోజులుగా అనుమతి కోరినా వీరికి ఇవ్వలేదని కేంద్రాన్ని పలువురు తప్పుబడుతున్నారు.
అప్పటి వరకు ఇక్కడే..
తమ డిమాండ్లతో ఎంవోయూ సిద్ధం చేసి, దాన్ని ప్రధాని మోడీకి అందజేసిన తర్వాతనే నిరసన ముగిస్తామని దూబే తెలిపారు. నిజంగా అవసరమైన వారికే రిజర్వేషన్లు అందాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అన్నారు. 'నరేంద్ర మోడీకి మా ఎంవోయూ సమర్పించాకే వెళ్తాం. అప్పటి వరకు ఇక్కడే ఉంటాం' అని తేల్చిచెప్పారు. ఇదే సమయంలో మహారాష్ట్రలోని నాగపూర్, యూపీలో లక్నో, రాజస్థాన్‌లోని జైపూర్, ఏపీలోని విశాఖపట్నంలో కూడా ఇదే తరహా నిరసనలు జరిగాయి. అయితే నిరసనకారుల్లో పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# రాహుల్ తెలంగాణలో ధర్నా ఎప్పుడు..

మొదటి తరువాయి

ఉంటున్నారని నిలదీశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. ఢిల్లీలో ధర్నా సరే.. హైదరాబాద్‌లోని సీఎం రేవంత్ ఇంటి ముందు ఎప్పుడు ధర్నాకు వస్తారో చెప్పాలని ప్రశ్నించారు. విద్యార్థులపై ఎక్కడ దాడి జరిగినా ఖండించాల్సిన బాధ్యత రాహుల్‌గాంధీపై ఉన్నదని పేర్కొన్నారు. రాజ్యాంగ హక్కులు ఢిల్లీలోని విద్యార్థులకేనా..? తెలంగాణ విద్యార్థులకు వర్తించవా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలో విద్యార్థులపై లాఠీచార్జ్ జరుగుతున్నా, ఈడ్చుకెళ్తున్నా, వారి హక్కులను కాలరాస్తున్నా రాహుల్‌గాంధీ స్పందించకపోవడం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని విమర్శించారు. తెలంగాణలో పోలీస్ లాఠీలపై కాంగ్రెస్ పార్టీ గుర్తు ఉన్నందుకే ఆయన మౌనంగా ఉంటున్నారని ఎద్దేవాచేశారు.ూార్తీశీఅశీఎఎ
రాజకీయాలకు అతీతంగా నిలబడుతారా?
తెలంగాణలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను కూడా రాహుల్ ఖండించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేయాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల హకుల విషయంలో రాజకీయాలకు అతీతంగా నిలబడుతారా?.. సర్కార్ దమనకాండకు రాజకీయ రక్షణ కల్పిస్తారా? అని రాహుల్‌ను ప్రశ్నించారు. తెలంగాణలో సర్కార్ దాష్టీకంపై స్పందించకుంటే విద్యార్థులపై రాహుల్‌ది కపట ప్రేమేనని రాష్ట్ర ప్రజలు భావించాల్సి వస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

## వివాహా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పి ఏ సిఎస్ జాలె నరసింహారెడ్డి.



**దేవరకొండ డివిజన్ ఆగస్టు 21 (మహాప్రభ)**
చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామానికి చెందిన శ్రీమతి శ్రీ రావుల లక్ష్మీదేవి వెంకటేశ్వర్లు గార్ల కుమారుడు శుక్రవారం (ఆంజనేయులు, శైలజ) ల పోలేపల్లి క్రాస్ రోడ్డు లోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహా మహోత్సవ కార్యక్రమంలో వారి సతీమణి చందంపేట మండల మాజీ వైస్ ఎంపీపీ శ్రీమతి జాలేప్రేమలతరెడ్డి కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన జాలేనరసింహారెడ్డి పిఏ సిఎస్ చైర్మన్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, మాజీ సర్పంచ్ అంజయ్య, ఇప్ప తిరుపతి రెడ్డి, బందెల తిరుపతయ్య, వెంకులు, చిన అంజన్ గౌడ్, ఎరుకల అంతయ్య, డీలర్ శంకర్, డీలర్ ఆంజనేయులు, అఖిల్ , శ్రీను, రామస్వామి, సైదులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## రమావత్ సుకిని మృతి బాధాకరం.

- దేవరకొండ మాజీ శాసనసభ్యులు
-రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ డివిజన్ ఆగస్టు 21 (మహాప్రభ).**
పీఏ పల్లి మండలంలోని పడమటి తండాకు చెందిన మాజీ వార్డు సభ్యురాలు రమావత్ సుకిని మృతి బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం. పడమటి తండాలో సుకిని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన రవీంద్ర కుమార్, అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సుకిని మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, సర్పంచులు రామావత్ కిషన్, కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రైనబోయిన శ్రీను, బొడ్డుపల్లి మహేందర్, రమావత్. దామోదర్ వడత్య బాలు, రమావత్ తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## విడి ఎన్. ఎసి కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవం





**దేవరకొండ ఆగస్టు 21( మహాప్రభ)**
కొండమల్లేపల్లి--సాగర్ రోడ్డు పక్కన మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్ నూతన విడి ఎన్. ఎసి కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిదేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ నల్గొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాస్ నేత పాల్గొని కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు రామవత్ రవీంద్ర కుమార్, గార్లపాటి జితేందర్ రెడ్డి, బిల్యానాయక్, లాలు నాయక్,వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, బంధుమిత్రులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వడ్త్యా దేవేందర్ నాయక్ కి శుభాకాంక్షలు తెలిపారు. కొండమల్లేపల్లి ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆధునిక సౌకర్యాలతో విడి ఎన్ ఎసి కన్వెన్షన్ హాల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు

## శ్రావణ శుక్రవారం వేళ ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో అఖండ భజన



**దేవరకద్ర:ఆగస్టు 21 మహాప్రభ**
దేవరకద్ర మున్సిపాలిటీలోని ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని స్వామివారి భక్తులు భక్తిశ్రద్ధలతో అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ నిర్వహణ అధికారి శివానంద చారి, అర్చకులు నాగరాజు, స్వామి భూషణ్ ఆధ్వర్యంలో, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధుల సహకారంతో భజన కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య కొనసాగింది. స్వామివారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# మట్టి వాసనలో మానవత్వం మంజుల పతిపాటి జీవన ప్రస్థానం

**బాల్యం:**
1974 ఆగస్టు 8న జన్మించిన మంజుల పతిపాటి గారి బాల్యం పల్లె వాతావరణంలో ప్రకృతి ఒడిలో సాగింది. పచ్చని పొలాలు, మట్టి పరిమళం, రైతుల జీవన పోరాటం, గ్రామీణ ప్రజల ఆత్మీయత ఆమె బాల్యాన్ని తీర్చిదిద్దాయి. చిన్ననాటి నుంచే మానవత్వం, బాధ్యత, ప్రకృతి ప్రేమ వంటి విలువలు ఆమెలో బలంగా నాటుకున్నాయి. పల్లె జీవితం ఆమెకు కేవలం జ్ఞాపకం కాదు... జీవితాన్ని అర్థం చేసుకునే తొలి పాఠశాల.

**చదువు:**
మంజుల పతిపాటి గారు ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం పూర్తి చేశారు. చదువుపై ఉన్న ఆసక్తితో పాటు స్వయంకృషితో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో మరియు తెలుగు మీడియంలో లోయర్, హయ్యర్ టైపింగ్ పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. అక్షరాలపై ఉన్న ఆసక్తి, క్రమశిక్షణ, పట్టుదల ఆమె వ్యక్తిత్వానికి బలమైన పునాదులుగా నిలిచాయి.
పుస్తకాల నుంచి పొందిన విద్యతో పాటు, జీవితంలో ఎదురైన అనుభవాలను కూడా ఆమె ఒక పాఠంగా స్వీకరించారు. మనుషుల జీవితం, రైతుల కష్టం, ప్రకృతి, సమాజంలోని సమస్యలు ఆమెకు నిరంతర పాఠశాలగా మారాయి.

**పెళ్లి:**
వివాహం అనంతరం కుటుంబ బాధ్యతలు పెరిగినా, మంజుల గారు తన వ్యక్తిత్వాన్ని, తన ఆలోచనలను పక్కన పెట్టలేదు. కుటుంబాన్ని ప్రేమిస్తూ బాధ్యతలను నిర్వర్తించడంతో పాటు, సమాజం పట్ల తనకున్న బాధ్యతను కూడా కొనసాగించారు.
కుటుంబం ఒక వైపు... సమాజం మరో వైపు... రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగిన ఆమె ప్రయాణం మహిళా ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచింది.

**రాజకీయం:**
ప్రజలతో మమేకమైన మంజుల గారి ప్రయాణం రాజకీయ రంగంలోకి కూడా దారితీసింది. తొలిసారిగా రాజకీయ రంగ ప్రవేశం చేస్తూ అప్పటి తెరాస పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా మన్నే వారి తుర్కపల్లి మండల కేంద్రం నుంచి 2019 సంవత్సరంలో పోటీ చేసి కేవలం రెండు ఓట్లు తేడాతో ఓడిపోయినా కృంగి పోగుండా ప్రజా సేవలో ఉంటూ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఐదు సంవత్సరాలు పదవి కాలంలో ఉంటూ రైతులకు అండగా ఉంటూ ప్రజా సేవ చేసారు.





రాజకీయాలను ఆమె కేవలం పదవి లేదా అధికారంగా కాకుండా ప్రజాసేవకు ఒక వేదికగా భావించారు.
రైతుల సమస్యలు, గ్రామీణ ప్రాంతాల అవసరాలు, మహిళల సమస్యలు వంటి అంశాలపై స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రయత్నించారు. రాజకీయ జీవితంలో గెలుపు, ఓటములను సహజంగా స్వీకరిస్తూ ప్రజలతో ఉన్న అనుబంధానికే ప్రాధాన్యత ఇచ్చారు.
పదవి ఒక హోదా మాత్రమే... ప్రజల నమ్మకాన్ని సంపాదించడం మాత్రం అసలైన గౌరవం అనే భావనతో ఆమె తన ప్రజా జీవితాన్ని కొనసాగించారు.

**సాహిత్యం:**
మంజుల పతిపాటి గారి జీవితంలో సాహిత్యానికి ప్రత్యేక స్థానం ఉంది. ఆమెకు కవిత్వం కేవలం పదాల సమాహారం కాదు... మనసులోని స్పందనకు అక్షరరూపం.
రైతు కష్టం కనిపిస్తే కలం స్పందిస్తుంది. ప్రకృతి అందం కనిపిస్తే పదాలు పూస్తాయి. మహిళల బాధ కనిపిస్తే అక్షరాల్లో ఆవేదన పలుకుతుంది. సమాజంలోని సమస్యలు ఆమె మనసును తాకితే అవి సాహిత్య రూపంలో వెలువడతాయి.
రైతు జీవితం, ప్రకృతి పరిరక్షణ, మహిళా సాధికారత, సామాజిక స్పృహ, మానవ సంబంధాలు వంటి అనేక అంశాలు ఆమె సాహిత్య స్పందనలో ప్రతిబింబిస్తాయి.
ఆమె కలం కేవలం కవితలు రాయదు... మనిషి మనసును తాకే అనుభూతులను పలికిస్తుంది.

**ముగింపు:**
పల్లె మట్టిలో పుట్టి...
ప్రకృతి ఒడిలో పెరిగి...
ఇంటర్మీడియట్ వరకు చదివి...
తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో లోయర్, హయ్యర్ టైపింగ్‌లో ప్రథమ శ్రేణి సాధించి...
కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ...
ప్రజల మధ్య నడుస్తూ...
రైతు కష్టాన్ని అర్థం చేసుకుంటూ...
ప్రకృతిని ప్రేమిస్తూ...
సాహిత్యాన్ని తన భావాలకు వేదికగా చేసుకుంటూ...
మంజుల పతిపాటి గారు తనకంటూ ఒక ప్రత్యేకమైన జీవన ప్రస్థానాన్ని నిర్మించుకున్నారు.
జీవితంలో విద్య ఒక దశలో ఆగిపోయినా, నేర్చుకోవాలనే తపన మాత్రం ఆగలేదు. పదవులు మారినా సేవాభావం మారలేదు. కాలం మారినా మానవత్వం మారలేదు. అనుభవాలు పెరిగే కొద్దీ అక్షరాలకు మరింత లోతు వచ్చింది.
మనిషి ఎంతకాలం జీవించాడన్నది కాదు...
ఎంతమంది జీవితాలను తాకాడన్నదే అసలైన జీవితం.
మట్టి వాసనలో పుట్టిన ఆ మనసు...
ప్రజల కోసం స్పందించిన ఆ హృదయం...
ప్రకృతిని ప్రేమించిన ఆ చూపు...
అక్షరాల్లో భావాలను పలికించిన ఆ కలం...
మంజుల పతిపాటి గారి జీవన ప్రస్థానాన్ని ఒక వ్యక్తి కథగా మాత్రమే కాకుండా, సాధారణ జీవితం నుంచి అసాధారణమైన వ్యక్తిత్వంగా ఎదిగిన ఒక మహిళా స్ఫూర్తిగాథగా నిలబెడుతున్నాయి.

### కేతేపల్లిలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి

## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ ఆగస్టు 21 ( మహాప్రభ )**
దేవరకొండ డివిజన్ లోని నేరేడుగొమ్ము మండలం, కేతేపల్లి గ్రామంలో సి.ఆర్ ఆర్.-ఎస్.సి.పి. నిధులు రూ.10 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు రైతుల పంట పొలాలకు రాకపోకలు సులభతరం చేసేందుకు అవసరమైన రోడ్డు సౌకర్యాలను కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు.
అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడిన ఎమ్మెల్యే బాలు నాయక్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



రోడ్లు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకుంటామని గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.
గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతూ, ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చుతామని ఎమ్మెల్యే బాలు నాయక్ స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వాంకుడావత్ బిక్కు నాయక్, జిల్లా కార్యదర్శి లోకసాని కృష్ణయ్య, స్థానిక సర్పంచ్ కేతావత్ పద్మ-భీమ్ సింగ్ నాయక్, కోతి యుగేందర్ రెడ్డి, వాంకుడావత్ పాపా నాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులికంటి సుధాకర్, బైరెడ్డి కొండల్ రెడ్డి, గిరి యాదయ్య, గడ్డం వెంకటయ్య, మండలానికి చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, కొప్పుల సురేందర్ రెడ్డి, కేతావత్ హేమ్లా నాయక్, నీలం ఆంజనేయులు, ఎలుక జాలంధర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపల్లి రాములు, కేతావత్ శంకర్, వార్డు మెంబర్లు స్వామి నాయక్, వడ్త్య రాము, పల్స రమేష్, జరుపుల భాష, కొత్తపల్లి వెంకటయ్య, గ్యామా, మధు నాయక్ గ్రామస్థులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### పతాంజలి యోగా శిక్షణ కేంద్రం

## ప్రథమ వార్షికోత్సవం ఘనంగా

**తాడ్వాయి ఆగస్టు21(మహాప్రభ)**
ప్రతిరోజూ యోగా సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని పలువురు వక్తలు పేర్కొన్నారు. కన్కల్ గ్రామంలో నిర్వహిస్తున్న పతాంజలి యోగా శిక్షణ కేంద్రం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ప్రాముఖ్యత, ఆరోగ్య పరిరక్షణలో దాని పాత్రపై అవగాహన కల్పించారు. యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, శరీరం, మనస్సు, శ్వాస మధ్య సమతుల్యతను పెంపొందించే సాధనమని నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం చేయడం ద్వారా శరీరంలో చురుకుదనం పెరగడంతో పాటు ఏకాగ్రత, మానసిక ప్రశాంతత మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఒత్తిడి, ఆందోళనలను తగ్గించుకోవడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. యోగా సాధన వల్ల శరీర సౌష్టవం, కండరాల బలం, వశ్యత మెరుగుపడటంతో పాటు మంచి జీవనశైలిని అలవర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థుల్లో



ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో యోగా దోహదపడుతుందని తెలిపారు. యువత రోజువారీ జీవితంలో యోగాను భాగంగా చేసుకుని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా పతాంజలి యోగా శిక్షణ కేంద్రం ఏడాది కాలంగా అందిస్తున్న సేవలను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో యోగా పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు శిక్షణ కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ తమ శారీరక సామర్థ్యానికి అనుగుణంగా నిపుణుల సూచనలతో యోగా సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, యోగా ట్రైనర్ భరత్‌రాజ్, గ్రామ సర్పంచ్ మైలారం రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ చాకలి మహేందర్, రెడ్డి సంఘం అధ్యక్షుడు, ఎల్లేటి తిరుపతిరెడ్డి, మిల్క్ సెంటర్ అధ్యక్షుడు గడ్డం కిష్టారెడ్డి, మండల అధ్యక్షుడు వెల్మ సంతోష్‌రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పుల్గశీ రవీందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు సరసని భూపతిరెడ్డి, యోగా ట్రైనర్లు, గ్రామ ప్రజలు, యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిండి మండలంలో పాడైపోయిన రోడ్లన్నీ వేయాలి

**-ఏఐ వై ఎఫ్ డిమాండ్ రోడ్లు వేయకుంటే దేవరకొండ నియోజకవర్గ క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తాం.**




**దేవరకొండ డివిజన్ ఆగస్టు 21 (మహాప్రభ)** దిండి మండలంలో ఏఐ వైఎఫ్ ఆధ్వర్యంలో తలపెట్టిన డిండి మండలంలో పాడైపోయిన రోడ్ల మరమ్మతులు త్వరగా చేపట్టాలని డిమాండ్ చేస్తూ గోనకోల్ గ్రామం నుండి డిండి వరకు అఖిలభారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో పాదయాత్రను గోనకల్ గ్రామంలో అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించిన సిపిఐ డిండి మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్ .ఈ పాదయాత్రకి ముఖ్యఅతిథిగా ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎనమల్ల నవీన్ పాల్గొని గోనకల్ గ్రామం నుండి ఏఐవైఎఫ్ డిండి మండల అధ్యక్ష కార్యదర్శులు కాంపల్లి ప్రవీణ్,ఎలిమినేటి నరేష్ ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ నాయకులు 50 మందితో పాదయాత్ర స్టార్ట్ చేసి డిండి పోలీస్ స్టేషన్ వరకు 4 కిలోమీటర్లు పాదయాత్రగా వచ్చి అక్కడ రోడ్డుపై బైఠాయించి గంటపాటు నిరసన తెలియజేశారు. ఈ యొక్క నిరసన కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎనమల్ల నవీన్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల క్రితం రాష్ట్ర రహదారుల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి 8-01-2024 తేదీన డిండి మండల కేంద్రంలో డిండి నుండి దేవరకొండ రోడ్డు నిర్మాణం కోసం శిలాఫలకం ఓపెన్ చేసి ఈరోజు వరకు దానిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఈ రోడ్డు గుంతల మాయం అయ్యి ప్రయాణికుల ప్రాణాలు ఎప్పుడు పోతాయో తెలియని పరిస్థితిగా మారింది ఎక్కడ చూసినా గుంతలు గుంతలుగా ప్రమాదంగా మారి ఉన్నది అదేవిధంగా డిండి మండలంలోని తవక్లాపూర్ నుండి నగర దుబ్బ తండ వరకు, రామంతపూర్ నుండి గదరాళ్ల తండా వరకు,వావిల్ కోల్ నుండి బ్రాహ్మణ పల్లి తండా వరకు,శాంతి గూడెం గ్రామానికి,కందుకూరు నుండి నిజాం నగర్ గ్రామం వరకు,కింది శేషాయి కుంట నుండి మీది శేషాయి కుంట వరకు,బొగ్గులదోన గేటు నుండి బొగ్గులదోన గ్రామం వరకు మరియు కిష్టం పల్లి గేటు నుండి పడమటిపల్లి గ్రామం వరకుమరియు అన్ని గ్రామాలలోని రోడ్లన్నీ గుంతల మాయంగా అయి ప్రమాదాలను పొంచి ఉన్నాయి తక్షణమే ఈ ఆగస్ట్ నెలలోపట్ల రోడ్లు మరమ్మతులు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ ను కోరుతున్నాము నిర్లక్ష్యంగా వహిస్తున్నటువంటి ఈ యొక్క రోడ్ల కాంట్రాక్టర్లను వారి యొక్క కాంట్రాక్టు రద్దుచేసి కొత్తవారికి అవకాశం ఇచ్చి వెంటనే ఈ రోడ్ల నిర్మాణం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కి తెలియజేస్తున్నాం. లేనిపక్షంలో వచ్చేనెల పెద్ద ఎత్తున భారీ ఉద్యమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తూ సిపిఐ డిండి మండలం కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి మద్దతు తెలపడం జరిగింది. అఖిల భారత విద్యార్థి సమాఖ్య పూర్తి మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ డిండి మండల కోశాధికారి నాయక్ మధుకర్ ఉపాధ్యక్షులు నూనె భూపాల్,జంగిలి కొండల్, సహాయ కార్యదర్శి బాలపిర్,నక్క వెంకటేష్, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు నూతనగంటి హనుమంతు,ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్,దేవరకొండ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్,డిండి మండల కార్యదర్శి కళ్లెం సిద్ధు,సిపిఐ తవక్లాపూర్ గ్రామ శాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి,ఏఐవైఎఫ్ నాయకులు బుషిపాక గోవర్ధన్,ఎండి బాబర్,బూషరాజు రమేష్,నూనె మల్లేష్, నాగార్జున్,నూతనగంటి అంజి,పెంటమళ్ళ వెంకటేష్,కుంభం కొండల్,తిమ్మాజిపేట హరికృష్ణ,కాంపల్లి సుమంత్,కాంపల్లి లవన్,బొల్లె షాంసన్,నూనె రాజు,చింటూ, రాజు,కుమార్, సాగర్,బన్నీ,మహేష్,సైదులు,మహేష్,నవీన్,శేఖర్,ఉపేందర్,సాగర్,సైదుల,అనిల్,వంశీ,మహేష్, సిపిఐ తవక్లాపూర్ గ్రామ శాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి తదితరులు పాల్గొన్నారు.

# వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**-భక్తిశ్రద్ధలతో సామూహిక పూజలు..**
**- అధిక సంఖ్యలో పాల్గొన్న ఆర్యవైశ్య మహిళలు**





**దేవరకద: ఆగస్టు 21 మహా ప్రభ** దేవరకద్ర శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా దేవరకద మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి పారాయణం, ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

శ్రావణ శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆర్యవైశ్య ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చనలు సమర్పించి, భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించారు. అమ్మవారి నామస్మరణ, మంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కుటుంబాల్లో సుఖశాంతులు, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ మహిళలు సంప్రదాయబద్ధంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. సామూహికంగా జరిగిన ఈ పవిత్ర కార్యక్రమంలో మహిళల భక్తి భావం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యక్షులు కల్వ కన్నయ్య శెట్టి, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి, జిల్లా విశ్వహిందూ పరిషత్ మాజీ అధ్యక్షులు గుద్దేటి చంద్రయ్య, పట్టణ యువజన సంఘం అధ్యక్షులు దోమ హరికాంత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. వరలక్ష్మీదేవి కృపాకటాక్షాలతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, సౌభాగ్యం వెల్లివిరియాలని భక్తులు ప్రార్థించారు. శ్రావణమాస పవిత్రతను చాటుతూ నిర్వహించిన ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతంతో దేవాలయ ప్రాంగణమంతా భక్తి పారవశ్యంతో నిండిపోయింది.

# నూతన చేయూత పింఛన్ల కొరకు లబ్ధిదారు దరఖాస్తులు చేసుకోవాలి.



**మెదక్ జిల్లా -21ఆగస్ట్ (మహాప్రభ )** చేయూత పింఛన్ల దరఖాస్తుల పరిష్కారం కోసం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు, అలాగే ఈనెల 26వ తేదీన దివ్యాంగుల కొరకు ప్రత్యేక యు డి ఐ డి శిబిరం నిర్వహిస్తున్నట్లు చేయూత పింఛన్ల దరఖాస్తులు మండల మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేయూత పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ పై జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ కొత్త చేయూత పింఛన్లు దరఖాస్తులు మండల మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని , తెలిపారు. దరఖాస్తుల స్వీకరణలో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైన ఎడల వెంటనే దరఖాస్తుదారులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలన్నారు.
8008556112 చేయూత పెన్షన్లు హెల్ప్ డెస్క్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.
ఇంకా ఎవరైనా దివ్యాంగులు యూ డి ఐ డి ధ్రువీకరణ పత్రం లేనియెడల వారు తక్షణమే మీసేవ సెంటర్లో దరఖాస్తు చేసుకున్న ఎడల ఆగస్టు 26వ తేదీన మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో జి జి ఎచ్ లో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇంకా మిగిలి ఉన్న వారు మీసేవ సెంటర్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పింఛన్ల కొరకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఏదైనా ధృవీకరణ పత్రం లేనియెడల వెంటనే సంబంధిత అధికారుల దగ్గరకు వెళ్లి తక్షణమే తీసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ధ్రువీకరణ పత్రాలు తీసుకునేటప్పుడు ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే కలెక్టరేట్లో ఉన్న హెల్ప్ డెస్క్ సహాయకారిణిగా పనిచేస్తుందని,సమస్య ఉన్నట్లయితేవెంటనే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలన్నారు. అర్హులైన వారు చేయూత పింఛన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని వీరికి ప్రభుత్వ యంత్రాంగం సహాయకారిణిగా పనిచేస్తుందన్నారు. లబ్ధిదారుల చేసుకున్న దరఖాస్తులను సకాలంలో తీసుకొని వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సంబంధిత ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు.

# అద్విక్ ఆర్యన్ జన్మదిన వేడుకల్లో సేవా కార్యక్రమం



**ఎల్బీనగర్, -21ఆగస్ట్ (మహాప్రభ )** అద్విక్ ఆర్యన్ మొదటి పుట్టినరోజు సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో సరోరీర్‌నగర్‌లోని పేద పిల్లల పాఠశాలలో శుక్రవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. పిల్లలందరూ కడుపునిండా భోజనం చేసిన అనంతరం కేక్ కట్ చేసి, పుట్టినరోజు బాలుడు అద్విక్ ఆర్యన్‌కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమంతో నిర్వహించడం ద్వారా మానవతా విలువలను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్‌తో పాటు సమితి సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు. పేద పిల్లలకు ఆహారం అందిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలనుకునే దాతలు, సేవాభిమానులు కృష్ణ గోపాల్ సేవా సమితిని 8106876999 నంబర్‌లో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

# ఫార్మసీ కౌన్సిల్ సభ్యులుగా తొడుపునూరి రాజు ఎంపికపై హర్షం



**మెదక్ జిల్లా,-21ఆగస్ట్ (మహాప్రభ )** తెలంగాణ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ లో మెదక్ జిల్లా చేగుంటకు చెందిన తోడూనూరి రాజు ఎంపికపై చిన్నశంకరంపేట శ్రీ జ్యోతిర్మయి మెడికల్ షాపు యజమాని వనం నర్సింలు నేత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా మెదక్ జిల్లా కు చోటు లభించటం అభినందనీయమన్నారు. ఆయనతో పాటు మాదూరి వినోద్ కుమార్ (పెద్దపల్లి), సిహెచ్. పరమాత్మ (నల్గొండ),బిర్యూరు సుధాకర్(నిజామాబాద్), నేరేళ్ళ ప్రమోద్(నిర్మల్), వి.నాగసాయి శ్రీకేత్(వికారాబాద్),ఎన్నికయ్యారని,వీరిలో వి.రమేష్,శ్రీధర్,చిలువేరి మారుతి,ఎం.ప్రసన్న లక్ష్మీ, తేజవత్ శివకుమార్ లు ఉన్నట్లు వెల్లడించారు. మొత్తం 11మంది సభ్యులతో కౌన్సిల్ ఏర్పాటుకు త్వరలో అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో ఫార్మా సిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం,వృత్తి పరమైన సమస్యల పరిష్కారం కోసం నూతన కౌన్సిల్ సమర్థవంతంగా కృషి చేస్తుందని నర్సింలు నేత అభిప్రాయ పడ్డారు.

## అపరమేధావి డా. గుగ్గిళ్ల దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో మాజీ కేంద్రమంత్రి ఆలె నరేంద్ర 80వ జన్మదిన వేడుకలు



**ఖమ్మం ఆగస్టు 21,(మహాప్రభ)** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నేలకొండపల్లిలో శుక్రవారం నాడు అపరమేధావి డా. గుగ్గిళ్ల దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో మాజీ కేంద్రమంత్రి ఆలె నరేంద్ర 80వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్యమూర్తి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆలె నరేంద్ర కృషి కీలకమైనదని హిమాయత్ నగర్ నుండి మూడుసార్లు ఎమ్మెల్యే, మెదక్ నుండి రెండుసార్లు ఎంపీ, ఒకసారి కేంద్రమంత్రి పదవులు చేశారని, తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేశారని ఇలాంటి మహనీయుడు జయంతిని నిర్వహించుకోవడం ప్రతి ఒక్కరికి అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండికోట సుబ్రమణ్యం, అపరమేధావి అభిమానుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞాన రత్నం, జాతీయ సామాజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, అభిమానుల సంఘం రాష్ట్ర సమన్వయకర్త కట్టెకోల వెంకటేశ్వరరావు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌ఓబీ నిర్మాణ పనులు ప్రారంభం..

**ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించాలి**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



**మెదక్ జిల్లా -21ఆగస్ట్ (మహాప్రభ )** రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ ఓ బి )నిర్మాణ పనులు తేది: 23.08.2026 అర్ధరాత్రి 12.00 గంటల నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో వాహనదారులు పోలీసుల సూచనలను పాటిస్తూ వాహనదారులు రహదారి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ మాట్లాడుతూ చేగుంట (గాంధీ చౌక్) నుండి మెదక్ వెళ్ళు రోడ్డు నకు గల రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ ఓ బి )నిర్మాణ పనులు తేది: 23.08.2026 అర్ధరాత్రి 12.00 గంటల నుండి ప్రారంభమగుననీ, ఈ కారణంగా చేగుంట నుండి మెదక్ ( ఎల్ సి నంబర్ 228) వద్ద రహదారి రాకపోకలను నిర్మాణ పనులు పూర్తి అయ్యా వరకు తాత్కాలికముగా నిలిపివేయడం జరుగుతుందని వాహనదారులు ఈ దిగువ చూపబడిన ప్రత్యామ్నయ మార్గాలను వినియోగించుకోవాలని కలెక్టర్ వెల్లడించారు. ద్వి మరియు త్రి చక్ర వాహనములు వినియోగించుకోవలసిన మార్గం గురించి కలెక్టర్ వివరిస్తూ ఎల్ సి గేటు వద్ద ఉన్న సి సి రోడ్ నుండి పాత నేషనల్ హైవే చేగుంట పట్టణ సరిహద్దు అనగా ప్రస్తుత ఆర్ యూ బి నుండి బస్సు స్టాప్ ఎదురుగా గల వెంచర్ మీదుగా వెళ్ళవలనని చెప్పారు. కార్లు, బస్సులు, డి.సి. యం. వ్యాన్లు మరియు ఇతర వాహనములు నార్సింగి నుండి శంకరంపేట (ఆర్) (వయ మిర్జాపల్లి) డబుల్ రోడ్డు మార్గము ద్వారా వెళ్ళుటకు నిర్దేశించామని తెలిపారు . ట్రాక్కులు మరియు భారీ వాహనములు రామాయంపేట నుండి లేదా నర్సాపూర్ మార్గము నుండి వెళ్ళవలెనని చెప్పారు, అలాగే కార్లు, బస్సులు మరియు డి.సి.యం. వ్యాన్లు ఇతర వాహనములు ఇతర మార్గాలను గలను ద్వారా కూడా వినియోగించుకోవాలన్నారు. మాసాయిపేట నుండి మెదక్ ప్రయాణించే వాహనములు శంకరంపేట(ఆర్) వయా ధర్పల్లి రోడ్ నుండి వెళ్ళుటకు సూచించడం జరిగిందన్నారు. తూప్రాన్ నుండి మెదక్ ప్రయాణించే వాహనములు వెల్దుర్తి - ఉప్పులింగాపూర్ - గవ్వలపల్లి ద్వారా వెళ్ళుటకు నిర్ణయించామన్నారు. కావున జిల్లా ప్రజలు ఇట్టి ప్రత్యామ్నయ మార్గాలను వినియోగించుకోగలరు. పోలీసుల సూచనలను పాటించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

# ఎంపీ రఘునందన్ రావును కలిసిన పాపన్నపేట బిజెపి నూతన కార్యవర్గం





**పాపన్నపేట, ఆగస్టు 21( మహాప్రభ )**
మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావును పాపన్నపేట మండల బిజెపి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అధ్యక్షుడు సంతోష్ చారి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బిజెపి మోర్చాల అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు ఎంపీ ని కలిసి ఏడుపాయల వనదుర్గామాత జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సంతోష్ చారి మాట్లాడుతూ.. పాపన్నపేట మండలంలోని పలు సమస్యలను ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఎంపీ సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు నూతన మండల కమిటీ, మోర్చాల అధ్యక్షులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులకు సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, కార్మిక సెల్ సెక్రటరీ సంతోష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిలు లక్ష్మణరావు, నాగభూషణం, మండల ఉపాధ్యక్షుడు బొక్కల భాగేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వడ్ల భాగేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు జిన్న గోపాల్, యువ మోర్చా అధ్యక్షుడు జగదీష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మన్నె సుమలత, అధ్యక్షుడు బాబు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు వెంకట్ నాయక్, బీజేవైఎం శ్రవణ్, బూత్ అధ్యక్షుడు సాయిలు, మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి నాయికోటి మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ ఆగస్టు 21 ( మహాప్రభ )**
అసెంబ్లీ ప్రాంగణంలోని సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిపై అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు, నాయకులు ఎంతో కష్టపడి, కేసులు ఎదుర్కొని, ఆస్తులు కోల్పోయి, ప్రాణాలను సైతం త్యాగం చేసి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని అన్నారు.
ప్రభుత్వంలో పదవులు అనుభవిస్తూ పార్టీని, పార్టీ నాయకత్వాన్ని అగౌరవపరిచే విధంగా వ్యవహరిస్తున్న వారిని ప్రజాప్రతినిధులుగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాజకీయంగా బలహీనపరిచేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలతో సాధ్యం కాక, కాంగ్రెస్ పార్టీలోనే కొందరిని ఉపయోగించుకుని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. పార్టీపై, పార్టీ నాయకత్వంపై వ్యతిరేక వ్యాఖ్యలు, కార్యక్రమాలు చేస్తున్న వారు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కష్టపడుతున్న ప్రతి కార్యకర్త, నాయకుడి ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత పార్టీ నాయకత్వంపై ఉందని ఎమ్మెల్యే బాలు నాయక్ స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నా తాము స్వాగతిస్తామని పేర్కొన్నారు.

# ఆల వరలక్ష్మమ్మ జన్మదిన వేడుకలు ఘనంగాలి




**దేవరకద్ర: ఆగస్టు 21 మహాప్రభ**
దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తల్లి శ్రీమతి ఆల వరలక్ష్మమ్మ జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులందరూ కలిసి కేక్ కట్ చేసి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆల వరలక్ష్మమ్మకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు కూడా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆరోగ్యంగా, ఆనందంగా మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది.

# బీకొండ నారాయణ కుటుంబానికి పద్మశాలి సంఘం ఆర్థిక సహాయం



**పాపన్నపేట, ఆగస్టు 21( మహా ప్రభ )**
మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన ఏడుపాయల దేవస్థానం మాజీ డైరెక్టర్,పద్మశాలి సంఘం నాయకులు బీకొండ నారాయణ గురువారం రోజు అనారోగ్యంతో అకాల మరణం చెందాడు.ఈవిషయం తెలుసుకున్న పద్మశాలి సంఘం నాయకులు శుక్రవారం రోజు ఆయన అంత్యక్రియల నిమిత్తం రూ.5000/- ఆర్థిక సహాయం అందజేశారు.ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొడపాక విట్టల్,ఉపాధ్యక్షులు పల్లె సంగమేశ్వర్ పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం పద్మశాలి సంఘం నాయకులు, బంధువులు ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని విద్యార్థిని ఆత్మహత్య...



**పాపన్నపేట ఆగస్టు 21( మహాప్రభ )**
కడుపు నొప్పితో బాధపడుతూ ఉరి వేసుకుని ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామంలో జరిగింది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...లక్ష్మీనగర్ గ్రామానికి చెందిన వగ్గు రశిత(14) మండలంలోని యూసుఫ్ పేట ఉన్నత పాఠశాలలో ఎనిమిదివ తరగతి చదువుతుంది.తరచూ కడుపు నొప్పితో బాధపడుతూ ఉండేది.పలుమార్లు హాస్పిటల్ లలో వైద్యం చేసిన కడుపు నొప్పి తగ్గడం లేదు.శుక్రవారం ఉదయం సమయంలో కడుపునొప్పితో బాధపడుతూ ఇంట్లో దిగులుగా ఉంది.తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్లగానే ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.కొంత సమయం తరువాత గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.మృతురాలి తల్లి సాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# బ్రాహ్మణపల్లి, జంగమాయిపల్లిలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**-ఎస్‌హెచ్‌జీ భవనాలకు రూ.10 లక్షల చొప్పున నిధులు**





**ఎల్లారెడ్డి, ఆగస్టు 21, (మహాప్రభ)**
ఎల్లారెడ్డి మండలంలోని బ్రహ్మణపల్లి, జంగమాయిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొని జెండాలను ఆవిష్కరించారు. అనంతరం గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) భవనాల నిర్మాణానికి ఒక్కో భవనానికి రూ.10 లక్షల చొప్పున మంజూరైన నిధులతో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. సీసీ రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అత్యవసర వైద్య సహాయం అవసరమైన వారికి తన చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు, ఎల్ఓసీలు పెద్ద సంఖ్యలో మంజూరు చేయించినట్లు మదన్ మోహన్ తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానన్నారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల నాయకులు, ఏఎంసీ చైర్మన్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# “సుదూర ప్రాంతాలకు వెళ్లి విద్యనభ్యసించే విద్యార్థులకు తీరని గోస”

**-స్టూడెంట్ పాసులు తీసుకున్న బస్సులు వేలకు రావాయే!”**

**-ఎక్స్ప్రెస్, లగ్జరీలు ఆపరాయే !**






**తూప్రాన్, ఆగస్ట్ 21 (మహాప్రభ)**
ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు సుదూర ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసించే క్రమంలో వారి వారి ప్రాంతాల నుండి బస్సులు లేకపోవడంతో విద్యార్థులకు తీరని పాట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణం నుండి చేగుంట, రామాయంపేట, మెదక్ వివిధ ప్రాంతాలకు వెళ్లి విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసించాల్సి వస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఆర్టీసీ బస్టాండ్లలో స్టూడెంట్ పాసులు ఇవ్వడం జరుగుతుంది, కానీ ఈ స్టూడెంట్ పాసులు అతి స్వల్ప బస్సులకే పరిమితం చేశారు, ఈ నేపథ్యంలో సమయానికి బస్సులు రాక, పూర్తిస్థాయిలో బస్సులు లేక, విద్యార్థులు తిరిగి డబ్బులు వెచ్చించి డీలక్స్, ఎక్స్ప్రెస్ వివిధ వాటిలో వెళ్లి కాలేజీలను చేరుకుంటున్నారు. కొంతమంది కండక్టర్లు స్టూడెంట్ బస్సు పాస్ అనుమతి ఉన్న విద్యార్థులకు లేదని భూకాయిస్తున్నారు. అసలు స్టూడెంట్ బస్సు పాసులు ప్రభుత్వ ఆర్టీసీ అధికారులు ఇవ్వడం ఎందుకు! సరైన సమయానికి కావలసిన బస్సులను ఏర్పాటు చేయకపోవడం ఎందుకు! అని విద్యార్థులే ప్రశ్నిస్తున్నారు? కాలేజీ గమ్యాలను చేరుకోవడానికి అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటూ కాలేజీ వరకు వెళితే సమయం మించిపోయిన పిదప అక్కడ కాలేజీల్లో అధ్యాపకులు ఆంక్షలు పెట్టడం అదో అదనపు భారంగా తయారైంది. సమయానికి బస్సులు రాలేక, సమయానికి కాలేజీకి చేరుకోలేక కాలేజీలో అధ్యాపకులు బోధించే బోధన వినలేక వందలాది విద్యార్థులు విద్యలో వెనుకబడి పోతున్నారు. తూప్రాన్ నుండి అసలు రెడ్ బస్సులు, పల్లె వెలుగు బస్సులు లేనే లేవని ప్రతిరోజు విద్యనాభ్యసించుచున్న విద్యార్థిని, విద్యార్థులు పడుతున్న పాట్లు అంతఇంత కాదు ఇకనైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు ఈ నిర్లక్ష్యపు వైఖరి ఎక్కడ ఏర్పడుతుందో దానిపైన ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి విద్యార్థులకు సరైన సమయానికి కావలసిన బస్సులను ఏర్పాటు చేయాల్సిందిగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# మనోహరాబాద్ లో తీన్మార్ మల్లన్నకు ఘనస్వాగతం

**-గజమాలతో స్వాగతం పలికిన పార్టీ నాయకులు**

**-బహుజన హక్కుల కోసం బలమైన పోరాటం**



**మనోహరాబాద్ ఆగస్టు 21(మహా ప్రభ)**
మనోహరాబాద్ లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు మనోహరాబాద్ మండలంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయనకు పూల మాలలు వేసి సత్కరించారు పార్టీ నాయకులు మాట్లాడుతూ బహుజన హక్కుల కోసం బలమైన పోరాటం రాజ్యాధికారమే లక్ష్యంగా అందరు కృషి చేయాలని ప్రజా సమస్యల పరిష్కారం తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసం పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రూపా రెడ్డి హత్య కేసును ఛేదించిన నల్లగొండ జిల్లా పోలీసులకు కృతజ్ఞతలు



**దేవరకొండ ఆగస్టు 21 ( మహాప్రభ )**
కొండమల్లేపల్లి నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ కల్లు రూపా రెడ్డి హత్య కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి, నిందితులను గుర్తించి కేసును ఛేదించిన నల్లగొండ జిల్లా పోలీసులకు పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ని కలిసి పోలీసు అధికారులు, దర్యాప్తు బృందం రాత్రింబవళ్లు శ్రమించి కేసును త్వరితగతిన ఛేదించిన తీరును అభినందించారు. ఘటనతో భయాందోళనకు గురైన తమకు పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు భరోసా, నమ్మకాన్ని కలిగించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కేసులో చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసి, దర్యాప్తు పూర్తిచేసి న్యాయస్థానంలో త్వరితగతిన చార్జ్‌షీట్ దాఖలు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీసు శాఖ అన్ని విధాలుగా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజల భద్రత, నేర నియంత్రణకు పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తుందని ఎస్పీ తెలిపారు. ప్రతి కాలనీ, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# మిడ్జిల్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**-ముగ్గురు పట్టివేత.. మరో ముగ్గురు పరారీ**



**మిడ్జిల్,, ఆగస్టు 21 మహాప్రభ**
మిడ్జిల్ మండల శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకోగా.. మరో ముగ్గురు అక్కడి నుంచి పరారైనట్లు తెలిపారు. స్థావరం వద్ద నుంచి రూ.2 వేల నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరారైన ముగ్గురి కోసం గాలింపు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# బిజినెస్

## సెప్టెంబర్ 1 నుంచి టాటా మోటార్స్ కార్ల ధరల పెంపు




న్యూఢిల్లీ:
కార్ల కొనుగోలుదారులకు టాటా మోటార్స్ మరోసారి షాక్ ఇచ్చింది. సెప్టెంబర్ 1 నుంచి తమ ప్యాసింజర్ కార్ల ధరలను పెంచుతున్నట్లు కంపెనీ ప్రకటించింది. మోడల్, వేరియెంట్‌ను బట్టి గరిష్టంగా రూ.25,000 వరకు ధరలు పెరిగే అవకాశం ఉంది. ఈ ఏడాదిలో టాటా మోటార్స్ కార్ల ధరలను పెంచడం ఇది మూడోసారి కావడం గమనార్హం ఇప్పటికే ఏప్రిల్ 1 నుంచి కార్ల ధరలను సగటున 0.5 శాతం, జూలై 1 నుంచి మరో 1.5 శాతం మేర కంపెనీ పెంచింది. తాజాగా సెప్టెంబర్‌లో మరోసారి ధరలను సవరించనుంది. పెరుగుతున్న ఉత్పాదక వ్యయాలు, ముడి పదార్థాల ధరలు, ఇతర నిర్వహణ ఖర్చుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తాజా పెంపు అన్ని మోడళ్లకు ఒకే విధంగా ఉండదని కంపెనీ తెలిపింది. మోడల్, వేరియెంట్‌ను బట్టి ధరల్లో మార్పులు ఉంటాయి. టాటా మోటార్స్‌కు చెందిన ఎస్‌యూవీలు, ప్యాసింజర్ కార్లు, ఇతర వాహనాలపై ఈ ధరల సవరణ ప్రభావం ఉండనుంది. ఇదిలా ఉండగా, దేశంలోని ఇతర వాహన తయారీ సంస్థలు కూడా ధరలను పెంచుతున్నాయి. దీంతో కొత్త కారు కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులపై అదనపు భారం పడనుంది. సెప్టెంబర్ 1కి ముందు కారు కొనుగోలు చేయాలని భావించే వారు ప్రస్తుతం అందుబాటులో ఉన్న ధరలు, డిస్కౌంట్లను పరిశీలించుకోవడం మంచిదని మార్కెట్ వర్గాలు సూచిస్తున్నాయి.

## ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు

**సెన్సెక్స్ 3 పాయింట్లు పెరిగి 77,540 వద్ద ముగింపు**
**నిఫ్టీ 20 పాయింట్లు లాభపడి 24,252 వద్ద స్థిరీకరణ**
**95.71 వద్ద రూపాయి విలువ**
**లోహ, బ్యాంకింగ్, రియల్టీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు**
**ఐటీ, ఆటో, మీడియా, ఫార్మా రంగాలపై అమ్మకాల ఒత్తిడి**




**ముంబయి**
దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతపు రోజైన శుక్రవారం స్వల్ప లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ పరిణామాలు, పెరుగుతున్న ముడిచమురు ధరలు, గ్లోబల్ బాండ్ మార్కెట్లలో నెలకొన్న ఒత్తిడి వంటి అంశాలు మదుపరుల సెంటిమెంట్‌పై ప్రభావం చూపడంతో సూచీలు రోజంతా పరిమిత శ్రేణిలోనే కదలాడాయి. చివరికి కొనుగోళ్లు కొంత పుంజుకోవడంతో ప్రధాన సూచీలు స్వల్ప లాభాలతో సెషన్‌ను ముగించాయి. తాజా మార్కెట్ గణాంకాల ప్రకారం సెన్సెక్స్ 77,540.83 వద్ద ముగియగా, నిఫ్టీ 24,252 వద్ద స్థిరపడింది. ? బీఎస్ఈ సెన్సెక్స్ గురువారం ముగింపుతో పోలిస్తే సుమారు 3 పాయింట్ల లాభాన్ని నమోదు చేసి 77,540 వద్ద స్థిరపడింది. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 50 సూచీ దాదాపు 20 పాయింట్లు పెరిగి 24,252 వద్ద ముగిసింది. సూచీల్లో పెద్దగా మార్పు లేకపోయినప్పటికీ, మార్కెట్‌లో కొనుగోళ్లు పూర్తిగా ఆగిపోలేదని ఈ స్వల్ప లాభాలు సూచించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన మిశ్రమ సంకేతాలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితి నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. శుక్రవారం ట్రేడింగ్‌లో రంగాల వారీగా భిన్నమైన పరిస్థితి కనిపించింది. లోహ, బ్యాంకింగ్, రియల్టీ రంగాల షేర్లలో కొనుగోళ్లకు మద్దతు లభించింది. ముఖ్యంగా ప్రైవేట్ బ్యాంకింగ్ షేర్లలో కొంత ఆసక్తి కనిపించింది. దీనికి భిన్నంగా ఐటీ, ఆటో, మీడియా, ఫార్మా రంగాల్లో అమ్మకాల ఒత్తిడి నెలకొంది. అమెరికా ద్రవ్యోల్బణ పరిస్థితులు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై నెలకొన్న అనిశ్చితి కారణంగా అమెరికా మార్కెట్లపై ఆధారపడే ఐటీ షేర్లలో అప్రమత్తత కొనసాగింది. తాజా వారాంతపు గణాంకాల ప్రకారం నిఫ్టీ ఐటీ సూచీ వారంలో 2.6 శాతం క్షీణించింది. స్టాక్‌ల విషయానికి వస్తే పవర్‌గ్రిడ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, నెస్లే వంటి షేర్లు లాభాల్లో ముగిశాయి. మరోవైపు మారుతి, ట్రెంట్, సిప్లా వంటి షేర్లు నష్టాలను చవిచూశాయి. మార్కెట్‌లో మొత్తం మీద కొనుగోళ్లు, అమ్మకాలు సమంగా సాగడంతో సూచీల్లో భారీ కదలికలు చోటుచేసుకోలేదు. పెట్టుబడిదారులు ప్రస్తుతం కంపెనీల పనితీరుతో పాటు అంతర్జాతీయ పరిణామాలను కూడా నిశితంగా గమనిస్తున్నారు.

**రూపాయికి స్వల్ప బలం:** డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి శుక్రవారం స్వల్పంగా బలపడింది. అంతర్జాతీయ కరెన్సీ మార్కెట్‌లో మార్పులు, దేశీయ ఈక్విటీ మార్కెట్ల కదలికలు రూపాయి విలువపై ప్రభావం చూపాయి. వారాంతపు ట్రేడింగ్‌లో రూపాయి 95.71 స్థాయికి చేరినట్లు మార్కెట్ గణాంకాలు సూచిస్తున్నాయి. అయితే ముడిచమురు ధరలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహం, ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి వంటి అంశాలు రూపాయి కదలికలకు కీలకంగా మారనున్నాయి.

వారాంతంలో నష్టాలు: శుక్రవారం స్వల్ప లాభాలతో ముగిసినప్పటికీ, మొత్తం వారాన్ని పరిశీలిస్తే దేశీయ సూచీలు నష్టాల్లోనే ఉన్నాయి. నిఫ్టీ వారంలో సుమారు 0.5 శాతం, సెన్సెక్స్ దాదాపు 0.6 శాతం క్షీణించాయి. ముడిచమురు ధరలు పెరగడం, మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, అంతర్జాతీయ బాండ్ ఈల్డ్స్ పెరగడం వంటి పరిణామాలు మదుపరుల్లో ఆందోళన పెంచాయి. అధిక ముడిచమురు ధరలు దేశంలో ద్రవ్యోల్బణ ఒత్తిడిని పెంచే అవకాశం ఉండటంతో మార్కెట్ వర్గాలు పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాయి.

మొత్తంగా చూస్తే శుక్రవారం దేశీయ స్టాక్ మార్కెట్లు పెద్దగా హెచ్చుతగ్గులు లేకుండా ఫ్లాట్‌గా ముగిశాయి. ఒకవైపు బ్యాంకింగ్, లోహ, రియల్టీ రంగాల్లో కొనుగోళ్లు మార్కెట్‌కు కొంత మద్దతు ఇవ్వగా, మరోవైపు ఐటీ, ఆటో, ఫార్మా షేర్లలో అమ్మకాలు లాభాలను పరిమితం చేశాయి. అంతర్జాతీయ పరిణామాలు, ముడిచమురు ధరలు, విదేశీ పెట్టుబడుల కదలికలు రానున్న ట్రేడింగ్ సెషన్లలో మార్కెట్ దిశను నిర్ణయించే ప్రధాన అంశాలుగా మారనున్నాయి.

## భారీగా పెరిగిన బంగారం ధరలు

హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శుక్రవారం బంగారం ధరలు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.1,210 పెరిగి రూ.1,60,480కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,100 ఎగబాకి రూ.1,47,100 పలుకుతోంది. అటు కేజీ సిల్వర్ రేటు రూ. 5,000 పెరిగి రూ.2,65,000 వద్ద కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో నగరాన్ని బట్టి వీటి ధరల్లో స్వల్ప తేడాలు ఉండొచ్చు.



# స్పోర్ట్స్

## కొలంబో టెస్టులో కుల్దీప్‌ను ఆడించాలి..

### -అతడొక మ్యాచ్ విన్నర్..!

శ్రీలంక పర్యటనను విజయంతో ఆరంభించిన భారత జట్టు రెండో టెస్టుకు పక్కాగా సిద్ధమవుతోంది. అరంగేట్రం మ్యాచ్‌లోనే 10 వికెట్లతో రాణించిన మానవ్ సుతార్ తన స్థానాన్ని పదిలం చేసుకోగా.. సీనియర్ కుల్దీప్ యాదవ్ ఎంపికపై ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. గాలే టెస్టులో విఫలమైన అతడిని పక్కన పెట్టేసి.. 33 ఏళ్ల సరాన్ష్ జైన్ ను కొలంబో టెస్టులో ఆడించనున్నారనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. స్పిన్ కోచ్ సాయిరాజ్ బహుతులే మాత్రం కుల్దీప్‌ను వెనకేసుకొచ్చాడు. గాలే టెస్టులో కుల్దీప్ యాదవ్ ఏమాత్రం ప్రభావం చూపలేదు. 25 ఓవర్లలో 103 పరుగులిచ్చి ఒకటే వికెట్ తీయడంతో కొలంబో టెస్టుకు అతడిని బెంచ్‌పై కూర్చోబెడతారని కథనాలు వచ్చాయి. అయితే.. అనుభవజ్ఞుడైన కుల్దీప్ పుంజుకుంటాడని, అతడొక మ్యాచ్ విన్నర్ అని స్పిన్ బౌలింగ్ కోచ్ సాయిరాజ్ బహుతులే అంటున్నాడు.'కుల్దీప్ గొప్పగా బౌలింగ్ చేస్తున్నాడు. గాలేలో మాత్రం అతడు ప్రభావం




చూపలేకపోయాడు. అతడు భిన్నమైన పాత్ర పోషించాల్సింది. నా దృష్టిలో అతడు ఎల్లప్పుడూ మ్యాచ్ విజేతనే. అయితే.. గాలేలో కొకాబుర్ర బంతి పాతబడిన తర్వాత ఫింగర్ స్పిన్నర్ల మాదిరిగా.. ఈ మణికట్టు స్పిన్నర్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టలేకపోయాడు. అందుకని ఒక్క మ్యాచ్‌తోనే అతడిని తక్కువ అంచనా వేయొద్దు. కొలంబో టెస్టులోకుల్దీప్ కచ్చితంగా వికెట్లు తీస్తాడు' అని బహుతులే వెల్లడించాడు.గాలే టెస్టులో భారీ విజయంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆశల్నీ సజీవంగా ఉంచుకున్న భారత జట్టు.. సిరీస్‌పై కన్నేసింది. ఆగస్టు 23న కొలంబోలో గెలిస్తే.. టీమిండియా డబ్ల్యూటీసీలో ముందంజ వేస్తుంది. ఇక సరాన్ష్ జైన్ విషయానికొస్తే.. గాయపడిన వాషింగ్టన్ సుందర్ స్థానంలో టెస్టు స్క్వాడ్‌లోకి వచ్చాడు. దేశవాళీలో మధ్యప్రదేశ్ తరఫున రాణిస్తున్న అతడికీ అవకాశం ఇవ్వాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. జైన్‌ను ఆడించాలనుకుంటే తుది జట్టు నుంచి కుల్దీప్ యాదవ్‌ను తప్పించాల్సి వస్తుంది.

## టెండూల్కర్ కీలక నిర్ణయం..

### - ఇకపై ఆ జట్టుకే ప్రాతినిధ్యం..!



దిగ్గజ క్రికెటర్ సచిన్ తనయుడిగా మనందరికీ సుపరిచితుడైన అర్జున్ టెండూల్కర్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్‌లో అవకాశాలు రాక.. ఇటు టీమిండియాకు ఆడాలన్న కల కలగానే ఉండిపోగా.. దేశవాళీలో మాత్రం ఒకేజట్టుకు ఆడాలని భావిస్తున్నాడు. నాలుగేళ్ల క్రితం గోవాకు మారిన అర్జున్.. ఇప్పట్లో తనకు జట్టు మారే ఉద్దేశం లేదంటున్నాడు.కెరీర్ పరంగా ఒడిదొడుకులు ఎదుర్కొంటున్న అర్జున్ టెండూల్కర్ దేశవాళీ క్రికెట్‌పై దృష్టి సారించనున్నాడు. కొన్నాళ్లుగా గోవాకు ఆడుతున్న అతడు ఈమధ్య ఆ జట్టు ఒమన్ పర్యటనకు దూరమయ్యాడు. దాంతో, టెండూల్కర్ జట్టు మారుతున్నాడనే వార్తలు వచ్చాయి. అయితే.. తాను మాత్రం గోవాకే కట్టుబడి ఉన్నానని చెబుతున్నాడీ పేసర్. 2022-23 సీజన్‌కు ముందు ముంబైను వీడి గోవాకు మారిన అతడు.. మరికొన్ని సీజన్లు జట్టు మారే ఆలోచన చేయడం లేదు. ఇప్పటివరకూ అర్జున్... గోవా తరఫున 50 వికెట్లు తీశాడు.ఐపీఎల్ 19వ సీజన్‌కు ముందు లక్నో సూపర్ జెయింట్స్ అర్జున్ టెండూల్కర్‌ను ట్రేడ్ పద్దతిన తీసుకుంది. ఒక పాడ్‌కాస్ట్ షోలో మాట్లాడిన అర్జున్ బెంచ్ మీద ఉండడం ఇష్టం లేకనే ముంబైని వదిలేశానని చెప్పాడు. అయితే.. లక్నో జెర్సీతో కూడా అతడి రాత మారలేదు. లీగ్ దశలో చివరి మ్యాచ్‌కు మాత్రమే అర్జున్‌కు అవకాశం దక్కింది.ఫస్ట్‌క్లాస్ ఎంట్రీకి ముందు అర్జున్ మహారాష్ట్ర, గోవా తరఫున 7 లిస్ట్ ఏ మ్యాచ్‌లు, 9 టీ20లు మాత్రమే ఆడాడు. రంజీ ట్రోఫీలో ఆడాలన్న తన కలను నిజం చేసుకున్నాడు. గోవా జట్టు తరఫున రంజీ ట్రోఫీలో బరిలోకి దిగాడు. పొర్‌వోరిమ్ స్టేడియంలో రాజస్థాన్‌తో ఎలైట్ గ్రూప్ సీ మ్యాచ్‌లో బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా తొలి మ్యాచ్ ఆడాడు.

## క్రికెట్‌కు వీడ్కోలు పలికిన యాషెస్ విజేత..!

ఇంగ్లండ్ మహిళా క్రికెటర్ కేట్ క్రాస్ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. నిరుడు ఇంగ్లండ్ వేల్స్ బోర్డు కాంట్రాక్ట్ చేజార్చుకున్న కేట్.. 34 ఏళ్ల వయసులో ప్రొఫెషనల్ ఆటకు సైతం అల్విదా చెప్పేసింది. ల్యాంక్‌షైర్ జట్టు తరఫున దేశవాళీ సీజన్ ఆడిన ఈ పొడగరి పేసర్ సీజన్ ముగియడమే ఆలస్యం రిటైర్మెంట్ వార్తను ప్రకటించింది.అంతర్జాతీయంగా ఇంగండ్‌కు, దేశవాళీలో ల్యాంక్‌షైర్ జట్లకు ప్రాతినిధ్యం వహించిన కేట్ క్రాస్ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. 13 ఏళ్లకే ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడిన కేట్.. పేస్ బౌలర్‌గా 2013లో ఇంగ్లండ్ జట్టుకు ఎంపికైంది. అరంగేట్రం చేసిన కొన్ని నెలలకే యాషెస్ సిరీస్ విజయంలో కీలకమైంది స్పీడ్‌స్టర్. 2014 పెర్త్ టెస్టు రెండు ఇన్నింగ్స్‌ల్లో (3-35) మూడేసి వికెట్లు తీసిన కేట్ ఆస్ట్రేలియా ఓటమికి కారణమైంది. అనంతరం.. ఇంగ్లండ్ బోర్డు ఆమెతో పాటు 18 మందికి తొలిసారి సెంట్రల్ కాంట్రాక్ట్ ఇచ్చింది.దాదాపు పదేళ్లకు పైగా సాగింది కేట్ క్రాస్ అంతర్జాతీయ కెరీర్. అయితే.. నిరుడు సెంట్రల్ కాంట్రాక్ట్‌తో పాటు జాతీయ జట్టులో చోటూ కోల్పోయిన తను.. 2026లో ల్యాంక్‌షైర్‌తో ఏడాది



కాలానికి ఒప్పందం చేసుకుంది. అయితే.. అనూహ్యంగా సీజన్ ముగియడంతో పూర్తిగా ఆట నుంచి వైదొలుగుతున్నానని వెల్లడించింది. 'ఇన్నిరోజులు నాకు మద్దుతగా నిలిచిన కుటుంబం, స్నేహితులకు, సహచరులకు ధన్యవాదాలు. సుదీర్ఘ కెరీర్లో ఎన్నో ఎత్తుపల్లాలు చవిచూశా. కష్ట సమయాల్లో అండగా ఉన్న కోచ్‌లకు కృతజ్ఞతలు. నా కెరీర్ ఆసాంతం ల్యాంక్‌షైర్ అందించిన మద్దతు మరువలేను' అని కేట్ పేర్కొంది. ఇంగ్లండ్ తరఫున మూడు ఫార్మాట్లలో 102 మ్యాచులు ఆడిన కేట్ 140 వికెట్లు తీసింది.

# బాక్సాఫీస్ వద్ద 'డీసీ' జోరు..

## రూ.100 కోట్ల క్లబ్‌లోకి లోకేష్ కనగరాజ్ సినిమా!

టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' (ఙజ) సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు.శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల 'దేవదాస్' స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.







చీరలో ఎంత అందంగా ఉందో

# నయనతార 'మూకుతి అమ్మన్ 2'లో విలన్‌గా రెజీనా..


## రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో క్రేజీ సీక్వెల్!



కోలీవుడ్ స్టార్ హీరోయిన్ నయనతార నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాల్లో 'మూకుతి అమ్మన్ 2' ఒకటి. 2020లో విడుదలై మంచి విజయాన్ని అందుకున్న దైవభక్తి, ఫాంటసీ అంశాలతో తెరకెక్కిన 'మూకుతి అమ్మన్' సినిమాకు ఇది సీక్వెల్ కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తొలి భాగానికి ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించగా, రెండో భాగాన్ని ప్రముఖ నటుడు, దర్శకుడు సుందర్ సి తెరకెక్కిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం.. ఈ భారీ చిత్రంలో ప్రముఖ నటి రెజీనా కసాండ్రా కీలక పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు, ఆమె ఈ సినిమాలో ప్రతినాయక పాత్రలో కనిపించబోతున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.ఈ పాత్ర కోసం దర్శకుడు సుందర్ సి ప్రత్యేకంగా ఓ శక్తివంతమైన క్యారెక్టర్‌ను డిజైన్ చేసినట్లు సమాచారం. రెజీనాను ఇప్పటివరకు ప్రేక్షకులు చూడని విధంగా, సరికొత్త లుక్‌లో ఈ సినిమాలో చూపించనున్నారట. నయనతారకు దీటుగా సాగే ఈ పాత్ర కథలో అత్యంత కీలకంగా ఉండబోతుందని టాక్. దీంతో 'మూకుతి అమ్మన్ 2'లో నయనతార వర్సెస్ రెజీనా పోరాటం ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో పెరిగింది. ఈ సినిమాను ప్రముఖ తమిళ నిర్మాత డాక్టర్ ఇషారి కె. గణేష్ తన వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. 'మూకుతి అమ్మన్ 2'ను రూ.100 కోట్లకు పైగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. తొలి భాగంతో పోలిస్తే రెండో భాగంలో విజువల్ ఎఫెక్ట్స్, ఫాంటసీ అంశాలు, యాక్షన్ సన్నివేశాలను మరింత భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది.సుందర్ సి ఇప్పటికే 'అరణ్మనై' హారర్-కామెడీ ఫ్రాంచైజ్‌తో భారీ విజయాలు అందుకున్నారు. ఫాంటసీ, హారర్, కామెడీ, విజువల్ ఎలిమెంట్స్‌ను ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కించడంలో ఆయనకు మంచి అనుభవం ఉంది. ఇప్పుడు 'మూకుతి అమ్మన్ 2'ను కూడా అదే స్థాయిలో భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నారని సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. థియేట్రికల్ విడుదల తర్వాత స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ వేదిక జియోహాట్‌స్టార్ భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం. సినిమా ఫుటేజ్ చూసిన తర్వాతే ఈ డీల్ జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఓటీటీ ఒప్పందానికి సంబంధించిన ఆర్థిక వివరాలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అయినప్పటికీ, సినిమా విడుదలకు ముందే డిజిటల్ హక్కులకు ఇంతటి క్రేజ్ రావడం 'మూకుతి అమ్మన్ 2'పై ఉన్న అంచనాలకు నిదర్శనంగా భావిస్తున్నారు.



# హాయ్ చిత్రం ట్రైలర్ విడుదల




లేడీ సూపర్ స్టార్ నయనతార, టాలెంటెడ్ యంగ్ హీరో కవిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న రొమాంటిక్ డ్రామా మూవీ 'హాయ్'. ప్రముఖ గీత రచయిత విష్ణు ఎడవన్ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆగస్టు 28న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తమిళంతో పాటు తెలుగు ట్రైలర్‌ను వదిలింది. ఈ ట్రైలర్ ఫుల్ లవ్, ఫన్ మరియు ఎమోషన్స్‌తో ఆకట్టుకునేలా ఉంది. ప్రేమ వివాహాల కోసం ప్రయత్నించి విఫలమయ్యే సామాన్యుడిగా కవిన్ ఇందులో కనిపించగా, ఆయనకు దేవసేన పాత్రలో నటిస్తున్న నయనతార ఎదురుకావడం జరుగుతుంది. సంప్రదాయాలకు భిన్నంగా ఉండే ఒక స్వతంత్ర భావాలున్న మహిళగా నయనతార లుక్ చాలా ఆకర్షణీయంగా ఉంది. అనుకోని పరిస్థితుల నేపథ్యంలో వీరిద్దరికీ పెళ్లి జరగడం, ఆ తర్వాత వారి మధ్య జరిగే మనస్పర్థలు, భావోద్వేగాలు ఈ సినిమా ప్రధాన కథాంశంగా ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. కవిన్, నయనతార ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా ఉండి సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇక ఈ చిత్రంలో నయనతార, కవిన్‌లతో పాటు కే. భాగ్యరాజ్, ప్రభు, రాధికా శరత్‌కుమార్ వంటి దిగ్గజ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు జెన్ మార్టిన్ సంగీతం అందిస్తుండగా, రాజేష్ శుక్లా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. జి స్టూడియోస్ సౌత్, రౌడీ పిక్చర్స్ మరియు సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి.

# బాలీవుడ్ ఎంట్రీపై భాగ్యశ్రీ బోర్సేకు షాక్..

## ఆ వార్తల్లో నిజం లేదంటూ క్లారిటీ!

టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ-సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు.ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి.భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే తన గ్లామర్‌తో పాటు నటనతోనూ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలు ఆమె తలుపు తట్టాయి.దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి, సముద్రఖని కీలక పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'కాంత' లోనూ భాగ్యశ్రీ నటించింది. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి స్పందన లభించింది. అక్కినేని అఖిల్ నటించిన 'లెనిన్' చిత్రంలోనూ భాగ్యశ్రీ హీరోయిన్‌గా కనిపించింది. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ సరసన కమల్ హాసన్ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'సేయోన్' సినిమాలో నటిస్తోంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com